మానేరు జనత®
తెలుగు దినపత్రిక ఇది జనం గొంతుక
9.2.2026 సోమవారం Monday
సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 291
పేజీలు : 8 Pages : 8
వెల : 2 Published from : Karimnagar

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్

## పోరాడి ఓడిన నేపాల్

ఇంగ్లండ్ కష్టంగా.. 4 పరుగుల తేడాతో గెలుపు..



7



# జిల్లాల రద్దు.. కొత్త జిల్లాలు ఏర్పాటు ఉండవు



## బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి

## బీఆర్ఎస్‌ను ఇకనుంచి ఇలాగే పిలుస్తాం..

- ఫోన్లు ట్యాప్ చేసి.. వ్యాపారులను బెదిరించారు
- ఆ పార్టీ ఖాతాలోకి 1500 కోట్లు ఎలా?..
- కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్ట్ చేసేవరకు
- కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావే
- సోనియా, రాహుల్‌ను వేధిస్తున్న మోదీ, ఈడీ..
- ఆ ముగ్గుర్ని ఎందుకు విచారించడం లేదు?
- కేసీఆర్, మోదీని చూసి ఓటేసి మోసపోవద్దు..
- సింగరేణి బోర్డుపై బీఆర్ఎసది దుష్పచారం
- కార్మికులకు నష్టం కలిగించే పనులు చేయం..
- ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు
- కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు..
- భూపాలపల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి
- సీఎంతో మంత్రులు భట్టి, పొంగులేటి భేటీ..
- మునిసిపల్ ఎన్నికల ప్రచార వ్యూహంపై చర్చ

వివరాలు 2 లో..

బీఆర్ఎస్ చేసేవన్నీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీని ఇక నుంచి బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి అని పిలుస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారుల నుంచి మొదలుకొని అందరి ఫోన్లనూ ట్యాప్ చేశారని, అందులోని సమాచారం ఆధారంగా బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ట్యాపింగ్ రికార్డుల్లో వ్యాపారుల మాటలు విని.. వారిని బెదిరించి భూములను రాయించుకున్నారని, తక్కువ ధరకు కొట్టేశారని తెలిపారు. - జనతా న్యూస్

సమృద్ధ మలేషియా.. వికసిత్ భారత్‌కి

# ఉమ్మడిగా ముందడుగు

## భారత్-మలేషియా మధ్య ఆరు ఒప్పందాలు



- సామాజిక భద్రత ఒప్పందంతో ప్రవాస భారతీయులకు మేలు
- పర్యాటకం కోసం ఉచిత ఈ-వీసాకు నాంది మలేషియాలో యూపీఐ సేవలకు ఓకే
- ఆడియో విజువల్ కోప్రొడక్షన్, సెమీకండక్టర్ రంగాల్లో సహకారం
- కొత్తగా భారతీయ కాన్సులేట్ ఆరంభం.. ఆ దేశ వాణిజ్య దిగ్గజాలతో ప్రధాని భేటీ
- ద్వంద్వవైఖరికి తావులేదని వెల్లడి మా దేశానికి రండి..
- మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు ఆహ్వానం
- ప్రవాసులతోనూ ప్రధాని సమావేశం.. ముగిసిన రెండు రోజుల పర్యటన


4

మలేషియా దేశస్తుల స్వప్నం సమృద్ధ మలేషియాను, వికసిత భారత్ అనే మా(భారతీయుల) సంకల్పాన్ని కలిసి సాకారం చేద్దామని ప్రధాని నరేంద్ర మోడీ మలేషియా, భారత్ ప్రజలకు పిలుపునిచ్చారు. సామాజిక భద్రత ఒప్పందంతో మలేషియాలో భారతీయ కార్మికులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మలేషియాలోని కౌలాలంపూర్లో రెండు రోజుల పర్యటన సందర్భంగా ఆదివారం మలేషియా ప్రధాన మంత్రి దాతో అన్వర్ ఇబ్రహీంతో కలిసి జరిపిన ఉమ్మడి పత్రికా సమావేశంలో మోడీ ప్రసంగించారు. - జనతా న్యూస్

# అభయ హస్తం కాదది.. భస్మాసుర హస్తం

- మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే
- ఒక తప్పు ఓటుతో ఐదేండ్లు శిక్ష
- ఆడబిడ్డలకు రేవంత్‌రెడ్డి మోసం
- హామీలు అమలయ్యే దాకా వదలం
- నర్సింగ్ కాలేజీ ఎత్తుకెళ్లిన దొంగ
- గతంలో మాటలు చెప్పే సీఎంలు..
- నేడు బూతులు వల్లించే సీఎం
- కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే
- ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు పట్టం కట్టాలి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- నర్సంపేట, వర్ధన్నపేట, తొర్రూరు, తాండూరులో రోడ్‌షో



రెండేండ్లలో కాంగ్రెస్ దుకాణం బంద్ అవుతదని, కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి సీఎం అవుతారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మొదటిసారి మోసపోయిన ప్రజలు రెండోసారి కూడా ఆ తప్పు చేయరాదని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటే ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే పట్టం కట్టాలని కోరారు.

## కాంగ్రెస్‌వి బట్టేబాజ్ మాటలు

రేవంత్ పాలనలో ఫ్రీ బస్సు తప్ప అంతా తుస్సే: హరీశ్


3



## 45 లక్షల కోట్ల దిగుమతులు.. పెద్ద విషయమేం కాదు!

- ఐదేళ్లలో కేవలం వైమానిక రంగం కోసమే రూ.9 లక్షల కోట్లు అవసరం
- చేర్చాల్సినవి చాలా ఉన్నాయి: గోయల్

4 లో



## సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి

- ఆ పురస్కారానికే ప్రతిష్ఠ
- బంగ్లాలో హిందువులు ఐక్యంగా పోరాడాలి
- సంఘ్ ఆదేశిస్తే దిగిపోతా: మోహన్ భాగవత్

# ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపు తథ్యం

- కాంగ్రెస్, ఎంఐఎం 100కోట్ల డీల్
- కరీంనగర్‌లో బీజేపీని ఓడించేందుకు కుట్ర
- రావణుడికి, కౌరవులకు పట్టిన గతే మజ్లిస్‌కు
- ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్

కరీంనగర్ కార్పొరేషన్‌లో మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రూ.100 కోట్ల డీల్ కుదుర్చుకున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఇక్కడ బీజేపీ గెలుపు తథ్యమని తెలిసి, ఆ పార్టీలు తెరవెనుక కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు.


3



## మార్చి 31 నాటికి.. నక్సల్స్ రహిత దేశంగా భారత్

కేంద్ర హోంమంత్రి అమిత్ షా

రాయ్‌పూర్‌లో అధికారులతో సమీక్ష

# సర్వర్ రూం దగ్ధమైంది

**పోలీసుల ఎఫ్ఐఆర్‌లో నమోదు.. వేల కేసుల సమాచారమంతా అందులోనే**

**సైబర్ నేరాల కేసుల్లోనూ ఫోరెన్సిక్ ల్యాబ్ నివేదికలదే కీలకపాత్ర**

**ప్రమాదంపై అధికారులదో మాట..ఎఫ్ఐఆర్‌లో మరో లెక్క**

**కుట్ర కోణమా? షార్ట్ సర్క్యూటా? దర్యాప్తు చేస్తున్న పోలీసులు**




**హైదరాబాద్ :** తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీలో జరిగిన అగ్ని ప్రమాదానికి సంబంధించి నాంపల్లి పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌లో కీలక విషయాలను ప్రస్తావించడం సంచలనం సృష్టిస్తోంది. ఎఫ్ఎస్ఎల్‌లో పనిచేస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నాంపల్లి పోలీసులు శనివారం రాత్రి క్రైం నంబర్ 48 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఎఫ్ఎస్ఎల్‌లో జరిగిన నష్టానికి సంబంధించిన కీలకమైన విషయాలను అందులో ప్రస్తావించారు. కీలకమైన సర్వర్‌రూం ధ్వంసమైందని ఫిర్యాదులో స్పష్టం గా పేర్కొనడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎఫ్ఐఆర్‌లోని వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఎఫ్ఎస్ఎల్‌లో పనిచేస్తున్న సీఐ శ్రీనివాసరెడ్డి ఆఫీసుకు వచ్చే దారిలో ఉండగా నాలుగో తరగతి ఉద్యోగి సాయికృష్ణ ఫోన్ చేసి కంప్యూటర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌లో ని ప్రాపర్టీ రూంలో దట్టమైన పొగలు వస్తున్నాయని చెప్పారు. దీంతో సీఐ అప్రమత్తమై ఫైర్ సర్వీసుకు సమాచారం ఇచ్చి, మంటలను అదుపు చేయడానికి అక్కడున్న అగ్నిమాపక సాధనాలతో ప్రయత్నించాలని సాయికృష్ణకు సూచించారు. ఉదయం 10:30 గంటలకు వివిధ ఫైర్ స్టేషన్ల నుంచి ఐదు ఫైరింజన్లతో అగ్నిమాపకశాఖ అధికారులు వచ్చి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నాలు ప్రారంభించారు. అప్పటికే మంటలు మొదటి అంతస్తులోకి పూర్తిగా వ్యాపించాయి. రెండో అంతస్తులో కీలకమైన కెమికల్ లేబొరేటరీ ఉండటంతో దానికి మంటలంటుకుంటే ప్రమాద తీవ్రత భారీగా ఉంటుందనే ఆందోళనల మధ్య మొత్తం భవనానికి మంటలు వ్యాపించకుండా చూసుకుంటూ మధ్యాహ్నం ఒకటిన్నరకు మంటలను అదుపు చేయగలిగారు. ఆ తర్వాత ఎఫ్ఎస్ఎల్ జా యింట్ డైరెక్టర్ రవికుమార్ గౌడ్, అసిస్టెంట్ డైరెక్టర్ రావు, ఇన్‌చార్జి సైంటిఫిక్ ఆఫీసర్ అంజనా ఇతర సిబ్బందితో కలిసి మొదటి అంతస్తులోకి వెళ్లి ఏమేం కాలిపోయాయో అన్న వివరాలను పరిశీలించారు. కంప్యూటర్ ఫోరెన్సిక్ లేబొరేటరీలోని కీలకమైన ప్రాపర్టీరూం, కేస్ వెరిఫికేషన్ చాంబర్, అనాలిసిస్ చాంబర్, సర్వర్‌రూంలు ధ్వంసమైనట్లు గుర్తించారు. హెచ్ఆర్‌డీ హాలు అందులోని ఫర్నిచర్, కొన్ని పరికరాలు, కంప్యూటర్లు దగ్ధమయ్యాయి.సర్వర్‌రూం అగ్నిప్రమాదంలో దగ్ధమైనట్లు ఎఫ్ఐఆర్‌లో పేర్కొనడంతో ఇందులోని కీలక సమాచా రం బ్యాక్‌అపపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయాన్ని కేటీఆర్ సైతం విలేకర్రుల సమావేశంలో ప్రస్తావించడం గమనార్హం. ఇదిలా ఉండగా ఎఫ్ఎస్ఎల్ ఘటనపై ఎఫ్ఎసఎల్ డైరక్టర్ శిఖాగోయల్ జరిగిన నష్టాన్ని అంచనా వేయడానికి ఆడిటింగ్ నిర్వహిస్తున్నామని చెబుతూ రెండు కేసులపైనే ఫోకస్ చేస్తూ మాట్లాడారు. దీంతో, వేలాది ఇతర కేసులకు సంబంధించిన సమాచారం కోసం ఈ కేసులతో ముడి పడి ఉన్న వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. కంప్యూటర్ ఫోరెన్సిక్ లేబొరేటరీకి తెలంగాణలోని వివిధ పోలీసు స్టేషన్లు, సైబర్ క్రైం నేరాలకు సంబంధించిన కేసులు, న్యాయస్థానాలు నుంచి పంపించిన మెటిరియల్ అబ్జెక్ట్స్ వస్తుంటాయి. కీలకమైన సర్వర్‌రూం తగలబడటం వెనుక కుట్ర కోణం ఉందా? షార్ట్ సర్క్యూట్‌తోనే అగ్నిప్రమాదం జరిగిం దా? మంటలను ఎందుకు అదుపుచేయలేకపో యారు? అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

## ఓటుకు నోటు కేసు ఇప్పటికే కోర్టు ముంగిట

**టెలిఫోన్ ట్యాపింగ్ కేసు ఫైళ్లకూ ఏమీ కాలేదు : ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్**

హైదరాబాద్ : ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ (ఎఫ్ఎస్ఎల్) భవనం మొదటి అంతస్తులో జరిగిన అగ్ని ప్రమాదం నేపథ్యంలో అక్కడ రెండు ముఖ్యమైన కేసులకు సంబంధించిన ఫైళ్లు భద్రంగా ఉన్నాయని ఎఫ్ఎస్ఎల్ డైరెక్టర్ శిఖా గోయల్ తెలిపారు. కంప్యూటర్లలో ఉన్న ప్రతి కేసుకు బ్యాక్‌ఆప్ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ రెండు కేసులకు సంబంధించిన ఆధారాలు నాశనమయ్యాయని సోషల్ మీడియాలో దుష్ప్రచారం జరుగుతోందని, రాజకీయంగానూ పలువురు నిరాధారమై న ఆరోపణలు చేస్తున్నారన్నారు. ఎఫ్ఎస్ఎల్‌లో అగ్ని ప్రమాద ఘటనపై విచారణ కొనసాగుతోందని, ప్రమాద ఘటనపై నాంపల్లి పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైందని తెలిపారు. ఈ అగ్ని ప్రమాదంలో వివిధ కేసులకు సంబంధించిన చాలా మెటిరియల్స్ సురక్షితంగా ఉన్నాయని, ప్రమాదం తీవ్ర రూపం దాల్చకముందే సిబ్బంది జాగ్రత్త పడి విలువైన మెటిరియల్ అబ్జెక్ట్స్ కాలిపోకుండా కాపాడారని చెప్పారు. 2015లో ఏసీబీ నమోదు చేసిన ఓటుకు నోటు కేసు (క్రైం నంబరు 11)కు సంబంధించి తమకు ఆ ఏడాది 16 మెటిరియల్ అబ్జెక్ట్‌లు ఏసీబీ కోర్టు ద్వారా వచ్చాయని, వీటిని పరిశీలించి అదే ఏడాది నివేదికలను కోర్టుకు పంపించామని చెప్పారు. 2021లో 16 మెటిరియల్ అబ్జెక్ట్స్ కోర్టుకు అందచేశామని వివరించారు. ఇక పంజాగుట్ట పోలీసుస్టేషన్‌లో నమోదైన టెలిఫోన్ ట్యాపింగ్ కేసు (క్రైం నంబర్ 243)కు సంబంధించి 2024 నుంచి గత నెల వరకు తమకు 136 మెటిరియల్ అబ్జెక్ట్స్ వచ్చాయని వీటిలో 129 మెటిరియల్ అబ్జెక్ట్స్‌కు సంబంధించిన నివేదికలు సంబంధిత అధికారులకు పంపించివేశామని, తమ వద్ద 7 మెటిరియల్ అబ్జెక్ట్స్ మాత్రమే గత నెలలో వచ్చిన వి ఉన్నాయని, వాటిని రిట్రీవ్ చేశామని ఆమె తెలిపా రు. వాస్తవాలు ఇలా ఉంటే కొందరు వ్యక్తులు, మీడియా చేస్తు న్న ప్రచారాలు మరోలా ఉన్నాయని, దుష్ప్రచారాలను నమ్మొద్దన్నారు. ఎక్కువ భాగం కేసులకు సంబంధించిన వివరాలు సురక్షితంగానే ఉన్నాయని ఆమె తెలిపారు.

## ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్నిప్రమాదం వెనుక కేటీఆర్ హస్తం

**నుమానం వ్యక్తం చేసిన కాంగ్రెస్ ఎంపీ చామల**

**హైదరాబాద్ :** ఫోరెన్సిక్ ల్యాబ్‌లో అగ్ని ప్రమాదం వెనుక కేటీఆర్ హస్తం ఉందేమోనన్న అనుమానాన్ని కాంగ్రెస్ ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి వ్యక్తం చేశారు. అందుకే ముందే వచ్చి సీఎం రేవంత్‌రెడ్డిపై ఆయన అభాండాలు వేస్తున్నారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి టేపులు, వివరాలూ ఫోరెన్సిక్ ల్యాబ్‌లోనే ఉన్నాయన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోగానే ఎస్ఐబీ కార్యాలయంలో సీసీ కెమెరాలు బంద్ చేసి.. ఇజ్రాయెల్ నుంచి తెచ్చిన పరికరాలు, ఫైళ్లను ధ్వసం చేసి.. మూసీ నదిలో పడేయించిన చరిత్ర కేటీఆర్‌కు ఉ ందని ఆదివారం ఓ ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. కేసీఆర్‌ది ఉద్యమ చరిత్ర, సీఎం రేవంత్‌ది ద్రోహ చరిత్రంటూ హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలపై చామల మండిపడ్డారు. 'వాస్తవానికి ఉద్యమం పేరు చెప్పి రూ.వేల కోట్లు సంపాదించుకున్న చరిత్ర.. కుటుంబంలో ఐదు ఉద్యోగాలు ఇచ్చుకున్న చరిత్ర కేసీఆర్‌ది. కమీషన్లు దండుకుని మిగులు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన చరిత్ర వారిది' అని విరుచుకుపడ్డారు. బీఆర్ఎసపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డిది కృతజ్ఞతా భావమన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ కోసం బీఆర్ఎస్ అవయవదానం చేసిందని, ఇప్పుడు మునిసిపల్ ఎన్నికల్లో ఆ కృతజ్ఞతను తీర్చుకోవాలని కిషన్‌రెడ్డి భావిస్తున్నారని ఆయన ఆరోపించారు. మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ వంకర మాటలు వింటుంటే ప్రజలకు విరక్తి కలుగుతోందన్నారు. కరీంనగర్‌లో ఎలాగైనా గెలవాలని ఆయన నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని.. ఆ చిల్లర మాటలు మానేస్తే మంచిదని హితవు పలికారు. కారు గుర్తుకు ఓటు వేయకుంటే కళ్లు పోతాయని ఓ పంతులుగారు చెప్పారంటూ కేటీఆర్ తాండూర్‌లో ఓటర్లను సెంటిమెంటల్‌గా బ్లాక్‌మెయిల్ చేసే ప్రయత్నం చేశారంటూ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముదినికి టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ సమన్వయ కమిటీ ఫిర్యాదు చేసింది. అలాగే ఓటుకు డబ్బులు అడగాలని సూచించారని.. ఎన్నికల నిబంధనలకు వ్యతిరేకంగా మాట్లాడిన ఆయనపై చర్యలు తీసుకోవాలని పేర్కొంది. అలాగే వర్ధన్నపేటలో బీఆర్ఎస్ నేతలు ఓట్ల కోసం పిల్లలతో కాళ్లు మొక్కించారని ఎలక్షన్ కమిషన్ దృష్టికి తెచ్చింది.

# జిల్లాల రద్దు.. కొత్త జిల్లాలు ఏర్పాటు ఉండవు

**బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి**

**బీఆర్ఎస్‌ను ఇకనుంచి ఇలాగే పిలుస్తాం..**

**ఫోన్లు ట్యాప్ చేసి.. వ్యాపారులను బెదిరించారు**

**ఆ పార్టీ ఖాతాలోకి 1500 కోట్లు ఎలా?..**

**కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్ట్ చేసేవరకు కిషన్‌రెడ్డి.. కల్వకుంట్ల కిషన్‌రావే**

**సోనియా, రాహుల్‌ను వేధిస్తున్న మోదీ, ఈడీ..**

**ఆ ముగ్గుర్ని ఎందుకు విచారించడం లేదు?**

**కేసీఆర్, మోదీని చూసి ఓటేసి మోసపోవద్దు..**

**సింగరేణి బోర్డుపై బీఆర్ఎసది దుష్ప్రచారం**

**కార్మికులకు నష్టం కలిగించే పనులు చేయం..**

**ఏప్రిల్ నుంచి రెండో విడత ఇందిరమ్మ ఇళ్లు**

**కనీవినీ ఎరుగని రీతిలో గోదావరి పుష్కరాలు..**

**భూపాలపల్లి సభలో సీఎం రేవంత్‌రెడ్డి**

**సీఎంతో మంత్రులు భట్టి, పొంగులేటి భేటీ..**

**మునిసిపల్ ఎన్నికల ప్రచార వ్యూహంపై చర్చ**



**వరంగల్, ఫిబ్రవరి 8 :** బీఆర్ఎస్ చేసేవన్నీ బ్లాక్‌మెయిలింగ్ రాజకీయాలు అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఆ పార్టీని ఇక నుంచి బ్లాక్‌మెయిలింగ్ రాజకీయ సమితి అని పిలుస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్ష నాయకులు, వ్యాపారుల నుంచి మొదలుకొని అందరి ఫోన్లనూ ట్యాప్ చేశారని, అందులోని సమాచారం ఆధారంగా బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ట్యాపింగ్ రికార్డుల్లో వ్యాపారుల మాటలు విని.. వారిని బెదిరించి భూములను రాయించుకున్నారని, తక్కువ ధరకు కొట్టేశారని తెలిపారు. బీజేపీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి స్వయంగా ఈ విషయం చెప్పారన్నారు. బీఆర్ఎస్ అకౌంట్‌లోని రూ.1500 కోట్లు ఎవడబ్బ సొమ్ము అని ప్రశ్నించారు. కేసీఆర్ పాపాలు ఊరికే పోవని, పాపాల ఊబిలో బీఆర్ఎస్ కూరుకుపోతుందని ధ్వజమెత్తారు. ఆదివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన 'ప్రజాపాలన– ప్రగతి బాట' కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్, బీజేపీ వేరు కాదని, ఒకే నాణానికి బొమ్మ, బొరుసు లాంటివని అన్నారు. రాష్ట్రంలో కొన్ని జిల్లాలను రద్దు చేస్తామంటూ కొందరు తాత్కాలిక రాజకీయ ప్రయోజనాల కోసం అపోహలు సృష్టిస్తూ, అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఏ జిల్లానూ రద్దు చేయబోమని, కొత్త జిల్లాల ఏర్పాటు కూడా ఉండదని స్పష్టం చేశారు. భూపాలపల్లి జిల్లాతో సహా ఏ ఒక్క జిల్లా ఎక్కడికీ పోదన్నారు. ఎప్పుడైనా జిల్లాల పునర్విభజనపై నిర్ణయం తీసుకోవాలనుకుంటే బహిరంగంగా ప్రజలకు చెప్పి, శాసనసభలో చర్చించి, ప్రతిపక్షాల సూచనలు తీసుకున్న తరువాతే ఆలోచన చేస్తామని ప్రకటించారు.

**నేను అందరివాడిని..**

తనను ఏ సామాజికవర్గం వారు ఆ సామాజికవర్గం బిడ్డగా చూసుకోవడం సంతోషంగా ఉందని, తాను అందరివాడినని సీఎం రేవంత్ అన్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి.. కేసీఆర్‌కు దత్తపుత్రుడిగా, కల్వకుంట్ల కిషన్‌రావుగా మారారని, కేసీఆర్‌ను అరెస్ట్ చేయకుండా అడ్డుపడుతున్నారని ఆరోపించారు. "అరెస్ట్ చేయడానికి నేనేమైనా సీఎంనా? అని కిషన్‌రెడ్డి అంటున్నారు. అయితే.. రూ.వేల కోట్ల ఆస్తులను దానం చేసిన మోతీలాల్ నెహ్రూ, దేశం కోసం ప్రాణత్యాగాలు చేసిన ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీల వారసత్వం నుంచి వచ్చిన సోనియా, రాహుల్‌గాంధీలను నకిలీ కేసులతో సీబీఐ, ఈడీ.. ఢిల్లీ గల్లీలో తిప్పి ఇబ్బందులకు గురిచేయడం లేదా? గాంధీ కుటుంబానికి మానసిక క్షోభ కలిగించిన వారికి ఉసురు తగులుతుంది. గాంధీ కుటుంబపై ఈడీ, సీబీఐ ఉపయోగిస్తున్నప్పుడు.. కాళేశ్వరంపై సీబీఐ విచారణకు ఎవరు అడ్డుపడుతున్నారు? కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును అరెస్టు చేసేవరకు కిషన్‌రెడ్డిని కల్వకుంట్ల కిషన్‌రావు అనే పిలుస్తాం" అని రేవంత్‌రెడ్డి అన్నారు. పదేళ్ల పాలనలో పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఎందుకు కట్టించలేదని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి మాత్రం టీవీలు, పేపర్లు, రూ.వేల కోట్ల వ్యాపారాలు వచ్చాయని ఆరోపించారు. తాము అధికారంలోకి రాగానే రూ.22,500 కోట్లతో నియోజకవర్గానికి 3500 ఇళ్ల చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు నిర్మిస్తున్నామని చెప్పారు. వచ్చే ఏప్రిల్‌లో రెండో విడత ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాలను కనీవినీ ఎరగని రీతిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. మూడు, నాలుగు వేల కోట్లు ఖర్చయినా.. వెనుకాడకుండా బాసర నుంచి భద్రాచలం వరకు గోదావరి తీరం వెంట ఉన్న ధర్మపురి, కాళేశ్వరం తదితర పుణ్యక్షేత్రాల్నింటినీ పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**కేసీఆర్, మోదీని చూసి మోసపోవద్దు..**

మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలు కేసీఆర్, మోదీ బొమ్మలను చూసి ఓట్లేసి మోసపోవద్దని రేవంత్‌రెడ్డి అన్నారు. కాలనీల్లో డ్రైనేజీ వద్దకు మోదీ వస్తారా? ఫాంహౌసలో ఉండే కేసీఆర్ వస్తారా? అని ప్రశ్నించారు. సమస్యను పట్టించుకునే స్థానిక ఎమ్మెల్యేను, తెలంగాణ సీఎంను చూసి ఓట్లేయాలని కోరారు. కేసీఆర్ పదేళ్లు సీఎంగా ఉండి భూపాలపల్లికి బైపాస్ రోడ్డు తీసుకురాలేదని, ప్రధాని మోదీ ఏనాడూ భూపాలపల్లికి రాలేదని గుర్తు చేశారు. మునిసిపల్ శాఖ తన వద్దే ఉ ందని, రాష్ట్రంలో కాంగ్రెస్ మునిసిపల్ చైర్మన్లు, మేయర్లు లేకపోయినా.. రెండేళ్లలో రాష్ట్రంలోని మునిసిపాలిటీలు, కార్పొరేషన్లుకు రూ.17,442 కోట్లు మంజూరు చేశామని తెలిపారు. సింగరేణి కార్మికుల వల్లనే ప్రజా ప్రభుత్వం కొనసాగుతోందని చెప్పారు. సింగరేణి కార్మికుల విషయంలో, మెడికల్ బోర్డు విషయంలో కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం తప్పుడు ఆరోపణలు చేస్తూ విషం చిమ్ముతున్నారని సీఎం ఆరోపించారు. ఇలాంటి వారిని మోకాళ్లపై కూర్చోబెడుతామన్నారు. సింగరేణి కార్మికులకు నష్టం చేసే ఏ పనీ తమ ప్రభుత్వం చేయదని స్పష్టం చేశారు. 217 మంది డిస్మిస్ కార్మికులు ఉన్నారని, వారికి న్యాయం చేయడంపై ఆలోచిస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ప్రచారం బంద్

రాష్ట్రంలో మునిసిపల్ ఎన్నికల ప్రచారానికి సోమవారంతో తెరపడనుంది. సాయంత్రం ఐదు గంటల కల్లా మైకులు మూగబోనుండగా, ప్రచార రథాలు విశ్రాంతి తీసుకోనున్నాయి. రాష్ట్రంలో ప్రధానంగా.. ఏడు కార్పొరేషన్ల పరిధిలో 414 వార్డు డివిజన్లు, 116 మునిసిపాలిటీల్లోని 2,582 వార్డులు కలిపి మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు ఈ ఎన్నికలకు సంబంధించిన ప్రచార పర్వం సోమవారం సాయంత్రం 5 గంటలకు ముగియనుంది. రాష్ట్రంలో 121 మునిసిపాలిటీలు, 10 కార్పొరేషన్లు ఉండగా వాటిల్లో 7 కార్పొరేషన్లు, 116 మునిసిపాలిటీల పరిధిలో మాత్రమే ప్రస్తుతం ఎన్నికలు జరగనున్నాయి. జీహెచ్ఎంసీ, గ్రేటర్‌వరంగల్, ఖమ్మం కార్పొరేషన్లు మినహా కరీంనగర్, రామగుండం, నిజామాబాద్, మహబూబ్‌నగర్, మంచిర్యాల, కొత్తగూడెం, నల్లగొండ కార్పొరేషన్లలో ఎన్నికలు చేపడుతున్నారు. 121 మునిసిపాలిటీల్లోని నకిరేకల్, సిద్ధిపేట, కొత్తూరు., జడ్చర్ల, అచ్చంపేట పురపాలికలకు ప్రస్తుతం ఎన్నికలు నిర్వహించడం లేదు. మిగిలిన 116 మునిసిపాలిటీలకు సంబంధించిన వార్డుస్థానాలకు ఎన్నికలు జరుగుతున్నాయి. ఈనెల 11న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరగనుంది. 13న ఉదయం 8 గంటలకు ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించి, అనంతరం ఫలితాలను వెల్లడించనున్నారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు 16,031 బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేయడంతోపాటు 8,203 పోలింగ్ కేంద్రాలను నిర్ణయించారు. ఎన్నికల సామగ్రి భద్రత కోసం 137 స్ట్రాంగ్ రూమ్‌లను, ఓట్ల లెక్కింపునకు 136 కౌంటింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు.

## దోచుకున్న బీఆర్ఎస్‌కు ఎందుకు ఓటేయాలి?!

**వైరా సభలో నిలదీసిన డిప్యూటీ సీఎం భట్టి**



**వైరా :** ప్రతిపక్ష బీఆర్ఎసపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రశ్నల వర్షం కురిపించారు. పదేళ్లు రాష్ట్రాన్ని దోచుకున్నందుకు వారికి ఓటేయాలా.. ప్రజలందరినీ తాకట్టు పెట్టి రాష్ట్రాన్ని రూ.8 లక్షల కోట్ల అప్పుల్లో ముంచినందుకు ఓటేయాలా? అని ప్రశ్నించారు. పదేళ్ల పాలనలో ఒక్కరికి ఇల్లు గానీ, ఇళ్ల స్థలం గానీ ఇవ్వలేదని బీఆర్ఎసపై భట్టి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక బీఆర్ఎస్ పాలన చాలునని, వారి పరిపాలన ముగిసిపోయిందన్నారు. ఖమ్మం జిల్లా వైరాలో కాంగ్రెస్ కూటమి అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం నిర్వహించిన భారీ ర్యాలీ అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రతీ పైసా పోగుచేసి, పేదలకు పంచుతామని అన్నారు. పేదల ఆత్మగౌరవం కోసం ఎన్ని నిధులైనా ఖర్చుచేస్తామని, అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు.

## కమీషన్లు తప్ప పేదోడి గూడు పట్టని కేసీఆర్

**మంత్రి పొంగులేటి ఎద్దేవా**



**పరకాల టౌన్ :** గత పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్.. కమీషన్లు వచ్చే పనులు తప్పా.. ఏనాడూ పేదవాడికి గూడు కట్టాలన్న ఆలోచన చేయలేదని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఎద్దేవా చేశారు. హనుమకొండ జిల్లా పరకాల మునిసిపాలిటీలో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడుతూ.. ఒక్క ఏడాదిలోనే 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని ప్రజాప్రభుత్వానికే దక్కిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేస్తేనే అభివృద్ధి జరుగుతుందన్న మాట గుర్తుంచుకోవాలని ప్రజలకు హితవు చెప్పారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
సోమవారం 9 ఫిబ్రవరి 2026


# రాష్ట్రంలో బీజేపీతోనే మార్పు

**రాష్ట్రానికి కాంగ్రెస్ చేసిందేమీ లేదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి**



**చేవెళ్ల :** తెలంగాణలో మార్పు రావాలంటే బీజేపీతోనే సాధ్యం అవుతుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. గ్రామాలతోపాటు పట్టణాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి పేర్కొన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్‌ఎసలు ప్రజలకు శాపాలుగా మారాయని వాఖ్యానించారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా చేవెళ్ల పట్టణంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రోడ్ షోలో ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు దాటినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, సీఎం రేవంత్‌రెడ్డి మాటలతో ప్రజలను నమ్మించి కాలం గడుపుతున్నారని మండిపడ్డారు. తెలంగాణకు కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. బీఆర్‌ఎసకు పదేళ్లు అధికారం ఇస్తే ధనిక రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిందని ఆరోపించారు. తెలంగాణ సంపదను బీఆర్‌ఎస్ దోచుకుందని ధ్వజమెత్తారు. పార్లమెంట్ ఎన్నికల తరహాలోనే మునిసిల్ ఎన్నికల్లోనూ బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# గేమింగ్ సిండికేట్‌పై దాడులు

**ముంబై, హైదరాబాద్‌లో ఇద్దరిని అదుపులోకి తీసుకున్న జీఎస్టీ అధికారులు**

**రూ.5వేల కోట్ల కుంభకోణమని అనుమానం**

**హైదరాబాద్ :** ఆన్‌లైన్ గేమింగ్ యాప్సనకు సంబంధించిన పన్ను ఎగవేత కేసులో గేమింగ్ సిండికేట్‌ను జీఎస్టీ ఇంటెలిజెన్స్ విభాగం అధికారులు గుర్తించారు. హైదరాబాద్, ముంబై, ఢిల్లీలో సోదాలు నిర్వహించి ప్రధాన పాత్రధారులైన ఇద్దరిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ముంబైకి చెందిన వైఎస్ ప్రభుకుమార్, హైదరాబాద్‌కు చెందిన రాజశేఖర్‌రెడ్డి ఈ సిండికేట్‌లో కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. వాస్తవానికి ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా జరిగే చెల్లింపులపై 28శాతం జీఎస్టీ చెల్లించాల్సి ఉండగా, మ్యూల్ బ్యాంకు ఖాతాలను వినియోగిస్తూ ఆదాయాన్ని ఇతర మార్గాలకు మళ్లించినట్లు అధికారుల దర్యాప్తులో బయటపడింది. ఈ ముఠా దేశవ్యాప్తంగా నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుని, సుమారుగా రూ.5వేల కోట్ల పన్ను ఎగవేసినట్లు జీఎస్టీ ఇంటెలిజెన్స్ అధికారులు అనుమానిస్తున్నారు. రెండు సాఫ్ట్‌వేర్ కంపెనీలను తెర ముందు పెట్టి ఆన్‌లైన్ గేమింగ్‌లో కీలకమైన పేమెంట్ గేట్‌వే వ్యవహారాలను చక్కదిద్దారని సమాచారం.

# ఏప్రిల్‌లో కవిత 'జాగృతి పార్టీ'!

**గత నెలలో ఈసీకి దరఖాస్తు.. ప్రక్రియలన్ని పూర్తిచేసుకొని ప్రారంభించేలా ఏర్పాట్లు**

**జీహెచ్‌ఎంసీ బరిలో దిగాలని వ్యూహం.. వచ్చే అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా అడుగులు**



**హైదరాబాద్ :** తెలంగాణ జాగృతి సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరించనుంది. అన్ని ప్రక్రియలు పూర్తిచేసుకొని.. వచ్చే ఏప్రిల్‌లో ప్రారంభానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. కొత్త పార్టీ ఏర్పాటు కోసం కేంద్ర ఎన్నికల సంఘానికి (ఈసీఐ) గత నెలలోనే జాగృతి ప్రతినిధులు దరఖాస్తు అందజేశారు. నిబంధనల ప్రకారం ఈసీఐకి అన్ని వివరాలు అందజేశారు. ఈసీఐ విధివిధానాలకు అనుగుణంగా అన్ని ప్రక్రియలు పూర్తయితే రెండు నెలల్లో జాగృతికి రాజకీయ పార్టీగా గుర్తింపు దక్కే అవకాశం ఉంది. తనకు సెంటిమెంట్ ఎక్కువని.. పార్టీ ప్రకటనకు మంచి మూహూర్తం కోసం ఎదురు చూస్తున్నానని జాగృతి అధ్యక్షురాలు కవిత ఇటీవలే తెలిపారు. దీన్నిబట్టి ఏప్రిల్ చివరి వారంలో.. లేదా మే మొదటి వారంలో పార్టీ ప్రకటన, ప్రారంభ కార్యక్రమాలు ఉంటాయని జాగృతి వర్గాలు తెలిపాయి. బీఆర్‌ఎస్ పార్టీ నుంచి సస్పెండైన తర్వాత కవిత.. జాగృతి జనంబాట పేరిట ప్రజల్లోకి వెళ్లారు. తన ఎమ్మెల్సీ పదవికి కూడా రాజీనామా చేసి సొంత పార్టీ ఏర్పాటు దిశగా వేగంగా అడుగులు వేస్తున్నారు. ప్రజా సమస్యలేంటి? జనం కోసం ఏం చేయాలి? పార్టీ విధానాలను ఎలా రూపొందించాలి? అన్నదానిపై కవిత దృష్టిపెట్టారు. అందులో భాగంగా జాగృతి ఆధ్వర్యంలో 50 కమిటీలు వేసి వివిధ వర్గాల నుంచి సమాచారం, అభిప్రాయాలు తీసుకున్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల నాటికి జాగృతి రాజకీయ పార్టీగా ఎదుగుతుందని.. ఉద్యమ కారులు, అమరవీరుల కుటుంబాలంతా జాగృతిలో చేరాలని కవిత ఇటీవల విజ్ఞప్తిచేశారు. సకాలంలో గుర్తింపు దక్కితే.. జీహెచ్‌ఎంసీ ఎన్నికల బరిలో జాగృతి పార్టీ నిలిచే అవకాశం ఉందని సమాచారం. సామాజిక తెలంగాణే ధ్యేయంగా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో జాగృతి పార్టీ పోటీ చేస్తుందని కవిత చెబుతున్నారు.తన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ఠమైన కార్యాచరణను రూపొందించుకుంటున్నారు. రాబోయే రోజుల్లో తన రాజకీయ వ్యూహం మరింత స్పష్టంగా ఉంటుందని, కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చ మొదలవుతుందని కవిత చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. జాగృతి విధానాల రూపకల్పనలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ కీలకపాత్ర పోషించే అవకాశం ఉందని చర్చ జరుగుతోంది. త్వరలోనే సభ్యత్వ నమోదుకు కసరత్తు చేస్తున్నారు.

# అభయ హస్తం కాదది.. భస్మాసుర హస్తం

**మళ్లీ కాంగ్రెస్‌కు ఓటేస్తే ఆగమే**

**ఒక తప్పు ఓటుతో ఐదేండ్లు శిక్ష**

**ఆడబిడ్డలకు రేవంత్‌రెడ్డి మోసం**

**హామీలు అమలయ్యే దాకా వదలం**

**నర్సింగ్ కాలేజీ ఎత్తుకెళ్లిన దొంగ**

**గతంలో మాటలు చెప్పే సీఎంలు..**

**నేడు బూతులు వల్లించే సీఎం**

**కేసీఆర్ మళ్లీ సీఎం కావాలంటే ఈ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు పట్టం కట్టాలి**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

**నర్సంపేట, వర్ధన్నపేట, తొర్రూరు, తాండూరులో రోడ్‌షో**



**హనుమకొండ :** రెండేండ్లలో కాంగ్రెస్ దుకాణం బంద్ అవుతదని, కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి సీఎం అవుతారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మొదటిసారి మోసపోయిన ప్రజలు రెండోసారి కూడా ఆ తప్పు చేయరాదని, కేసీఆర్‌ను మళ్లీ ముఖ్యమంత్రిగా చూడాలనుకుంటే ప్రజలు మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కే పట్టం కట్టాలని కోరారు. కాంగ్రెస్ పార్టీది అభయ హస్తం కాదని, భస్మాసుర హస్తమని మండిపడ్డారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి రెండేండ్లుగా మోసం చేస్తున్న కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేస్తే తెలంగాణ మరింత ఆగమవుతుందని హెచ్చరించారు. మహాలక్ష్మి పథకం పేరిట రేవంత్‌రెడ్డి రాష్ట్రంలోని ఆడబిడ్డలను మోసం చేశాడని మండిపడ్డారు. సోనియాగాంధీపై ఒట్టేసి మరీ రైతు బంధు కింద రూ.10 వేలకు బదులు రూ.15 వేలు ఇస్తానని రేవంత్‌రెడ్డి చెప్పాడని, కేసీఆర్ హయాంలో డిసెంబర్‌లోనే రైతుబంధు ఇస్తే, ఇప్పుడు ఫిబ్రవరి వచ్చినా రైతులకు అందలేదని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు స్టువర్టుపురం దొంగలని, మరోసారి వాళ్లను నమ్మి మోసపోవద్దని చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో ఆలోచించి ఓటు వేయాలని, ఆగం కావొద్దని ప్రజలను కోరారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కేటీఆర్ ఆదివారం వికారాబాద్ జిల్లా తాండూరు, వరంగల్ జిల్లా నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ జిలా తొర్రూరులో రోడ్ షో నిర్వహించారు. ఆయా చోట్ల కేటీఆర్ మాట్లాడుతూ 'రేవంత్‌రెడ్డి రెండేండ్ల నుంచి సంపాదించుకొని పదవిని కాపాడుకొనేందుకు ఢిల్లీకి మూటలు మోస్తున్నడు. చేతిలో వెయ్యి రూపాయలు పెడితే మళ్లీ ఓటేస్తరని అనుకుంటున్నడు. కాంగ్రెస్ వాళ్లు మళ్లీ ఇప్పుడు ఇండ్లకు వస్తరు. ఏవేవో కల్లబొల్లి, మాయ మాటలు చెప్తరు. వాళ్లను అస్సలు నమ్మొద్దు. వాళ్లు ఇచ్చిన డబ్బు తీసుకొని కారు గుర్తుకు ఓటు వేయాలి' అని సూచించారు.

ఒక తప్పుడు ఓటు వేస్తే శిక్ష ఐదేండ్లు పడుతది. కేసీఆర్ నర్సంపేటకు వచ్చినప్పుడు ఆగం కావద్దు, మోసపోతే గోసపడుతరు.. కాంగ్రెస్‌ను నమ్మితే కుకతోక పట్టుకొని గోదావరి ఈదినట్టే ఉంటుందని చెప్పిండ్రు. కాంగ్రెస్ వాళ్లు తులం బంగారం ఇచ్చేటోళ్లు కాదు.. మెడల పుస్తెల తాడు గుంజుకపోయే వాళ్లని ఆరోజే చెప్పినా వినకుండా నర్సంపేటలో ఆగమై బొందలపడ్డరు' అని వాపోయారు. 'రాష్ట్రంలో వ్యాపారాలు నడుస్తలేవు. రియల్ ఎస్టేట్ పడిపోయింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా మారింది. తులం బంగారం అన్నవాళ్లు తెలంగాణ తల్లి నెత్తిన బంగారం ఎత్తుక పోయిండ్రు. చేతిలో బతుకమ్మను మాయం చేసి హస్తం పెట్టిండ్రు. కాంగ్రెస్ వాళ్లది అభయ హస్తం కాదు, భస్మాసుర హస్తం' అని ధ్వజమెత్తారు. బీఆర్‌ఎస్ హయాంలోనే కేసీఆర్ నాయకత్వంలో నర్సంపేట, వర్ధన్నపేట, తొర్రూరు మున్సిపాలిటీల్లో అభివృద్ధి జరిగిందని, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు పెద్ది సుదర్శన్‌రెడ్డి, అరూరి రమేశ్ పెద్ద ఎత్తున నిధులు తెచ్చి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. జిల్లా కేంద్రంలో ఉండాల్సిన మెడికల్ కాలేజీ, నర్సింగ్ కాలేజీలను నర్సంపేటలో ఏర్పాటు చేశారని చెప్పారు. 'కేసీఆర్ గజ్వేల్ నియోజకవర్గం, నా సిరిసిల్ల నియోజకవర్గంతోపాటు రాష్ట్రంలో ఎకడా లేని విధంగా నర్సంపేటలో ఇంటింటికీ గ్యాస్ పైపు కనెక్షన్లు అందించారు. అన్ని మున్సిపాలిటీల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా చేశారు' అని గుర్తుచేశారు.

### రేవంత్ ఎప్పటికీ బీజేపీ మనిషే

'ఇక బీజేపీకి ఓటు వేస్తే మోరీలో వేసినట్టే. దేశంలో రాహుల్‌గాంధీ మోదీని చౌకీదార్.. చోర్ అంటే.. రేవంత్‌రెడ్డి మాత్రం మా బడే భాయ్ అని పిలుస్తున్నడు. రేవంత్‌రెడ్డి ఎప్పటికీ బీజేపీ మనిషే. బీజేపీ, కాంగ్రెస్ రెండూ తోడు దొంగలే' అని కేటీఆర్ దెప్పిపొడిచారు. నర్సంపేట, వర్ధన్నపేట, తొర్రూరులో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్‌భాస్కర్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, నన్నపునేని నరేందర్, అరూరి రమేశ్, తాండూరులో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి, మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి పంజుగుల శ్రీశైల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి పట్లోళ్ల నర్సింహులు, కౌన్సిలర్ అభర్థులు దీపా నర్సింహులు, పరిమళ, శోభారాణి, నాగలక్ష్మి, ఇర్షాద్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### అనుముల రేవంత్‌రెడ్డి కాదు..లాగుల తొండల్‌రెడ్డి

'గతంలో చాలా మంది సీఎంలను చూసినం.. వాళ్లు నాలుగు మంచి మాటలు చెప్తే విన్నం. కానీ బూతులు మాట్లాడే సీఎంను నేడు మనం చూస్తున్నం. చరిత్రలో బూతులు మాట్లాడే ఏకైక ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి మిగిలిపోతడు' అని కేటీఆర్ దెప్పిపొడిచారు. 'రేవంత్‌రెడ్డిని ప్రజలు ఆరు గ్యారెంటీలపై నిలదీస్తే లాగులో తొండలు ఇడుస్తా.. గుడ్లు పీకి గోటీలాడుతా.. పేగులు మెడలో వేసుకుంటా అంటడు.. ఆయన అనుముల రేవంత్‌రెడ్డి కాదు.. లాగుల తొండల్‌రెడ్డి' అని ఎద్దేవాచేశారు. తెల్లారితే కేసీఆర్‌ను తిడుతూ రూ. వేల కోట్లు దండుకోవడమే రేవంత్‌రెడ్డి దినచర్యగా మారిందని దుయ్యబట్టారు.

## కాంగ్రెస్‌వి బట్టేబాజ్ మాటలు

**రేవంత్ పాలనలో ఫ్రీ బస్సు తప్ప అంతా తుస్సే: హరీశ్**

కాంగ్రెస్‌వి బట్టేబాజ్ మాటలని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా సదాశివపేట, కోహీర్, చిట్కూల్ మున్సిపాలిటీల్లో ఆయన ఆదివారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో ఒక్క మంచి పనీ చేయలేదని విమర్శించారు. రెండేళ్ల తర్వాత మళ్లీ కేసీఆర్ సీఎం అవుతారని, తాను మంత్రిని అవుతానని, అప్పుడు సదాశివపేట అభివృద్ధికి కోరినన్ని నిధులు ఇచ్చే బాధ్యత తనదేన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో ఫ్రీ బస్సు తప్ప మిగిలిన హామీలన్నీ తుస్సేనని ఎద్దేవా చేశారు. తన పాలనలో చేసిందేమీ లేకే సీఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ తెచ్చిన మాజీ సీఎం కేసీఆర్‌పై విషం చిమ్ముతున్నాడని హరీశ్‌రావు మండిపడ్డారు.

# ఎన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపు తథ్యం

**కాంగ్రెస్, ఎంఐఎం 100కోట్ల డీల్**

**కరీంనగర్‌లో బీజేపీని ఓడించేందుకు కుట్ర**

**రావణుడికి, కౌరవులకు పట్టిన గతే మజ్లిస్‌కు**

**మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో బండి సంజయ్**




**హైదరాబాద్ :** కరీంనగర్ కార్పొరేషన్‌లో మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రూ.100 కోట్ల డీల్ కుదుర్చుకున్నాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ ఆరోపించారు. ఇక్కడ బీజేపీ గెలుపు తథ్యమని తెలిసి, ఆ పార్టీలు తెరవెనుక కుట్రలు పన్నుతున్నాయని విమర్శించారు. మునిసిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కరీంనగర్, చొప్పదండి, సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లలో ఆదివారం నిర్వహించిన సభల్లో ఆయన పాల్గొన్నారు. కరీంనగర్ సభలో బండి మాట్లాడుతూ.. ఇండియా పేరుతో బీజేపీ, పాకిస్థాన్ పేరుతో కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు కరీంనగర్‌లో కబడ్డీ ఆట మొదలుపెట్టాయని అన్నారు. ఇక్కడ బీజేపీ 50 సీట్లు గెలవటం ఖాయమని తెలిసి.. కాంగ్రెస్, ఎంఐఎం మ్యాచ్ ఫిక్సింగ్‌కు పాల్పడుతున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా బీజేపీ గెలుపు ఖాయమని అన్నారు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏ గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు. 'బండి సంజయ్ నన్నే ఎక్కువ ఇష్టపడతారని ఒవైసీ మాట్లాడుతున్నాడు. అరే ఒవైసీ... నీకు తెలుసా? బీజేపీ నేతలకు కుటుంబం కంటే దేశం, ధర్మమే ముఖ్యం.. దుష్ట శిక్షణ కోసం కొన్నిసార్లు ఇంటిని కూడా మర్చిపోతం. రామాయణంలో రాముడికి ఎప్పుడూ రావణుడే గుర్తొచ్చాడు కదా.. మహాభారతంలో పాండవులకు కౌరవులే గుర్తొచ్చారు కదా..! ఈ బండి సంజయ్‌కి కూడా ఒవైసీనే గుర్తుకొస్తున్నాడు. రామాయణం, మహాభారతంలో రావణుడు, కౌరవులకు ఏ గతి పట్టిందో ఎంఐఎంకు కూడా అదే గతి పట్టించేదాకా విశ్రమించే ప్రసక్తే లేదు' అని హెచ్చరించారు. మునిసిపల్ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే కరీంనగర్‌కు రక్షణ కవచంగా ఉంటానని హామీ ఇచ్చారు. జెండాలను పక్కన పెట్టి బీజేపీని గెలిపించాలని కోరారు.

### నావల్లే కేసీఆర్‌కు బీపీ, షుగర్

బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు తనవల్లే బీపీ, షుగర్ వచ్చాయని బండి సంజయ్ తెలిపారు. తాను బీజేపీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నిత్యం ప్రజల కోసం పోరాటాలు చేస్తూ..కేసీఆర్‌కు నిద్ర పట్టనీయలేదని తెలిపారు. పదేళ్లు అధికారంలో ఉన్న కేసీఆర్ ఉన్నదంతా దోచుకొని ఫాంహౌజ్‌లో పడుకున్నారని, అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్‌రెడ్డి ఖజానాలో ఒక్క పైసా లేదంటూ ఒక్క హామీని కూడా అమలుచేయటం లేదని ధ్వజమెత్తారు. ఈ సభల్లో బీజేపీ తెలంగాణ ఇన్‌చార్జి ఆశీష్ షెల్లార్, మాజీ ఎంపీ, సినీ నటి నవనతీ కౌర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, బీజేపీ ఇన్‌చార్జి సంగప్ప, కూరపాటి విజయ్, ఖమ్మం వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

# సమృద్ధ మలేషియా.. వికసిత్ భారత్‌కి ఉమ్మడిగా ముందడుగు

- భారత్-మలేషియా మధ్య ఆరు ఒప్పందాలు
- సామాజిక భద్రత ఒప్పందంతో ప్రవాస భారతీయులకు మేలు
- పర్యాటకం కోసం ఉచిత ఈ-వీసాకు నాంది
- మలేషియాలో యూపీఐ సేవలకు ఓకే
- ఆడియో విజువల్ కోప్రొడక్షన్, సెమీకండక్టర్ రంగాల్లో సహకారం
- కొత్తగా భారతీయ కాన్సులేట్ ఆరంభం
- ఆ దేశ వాణిజ్య దిగ్గజాలతో ప్రధాని భేటీ
- ఉగ్రవాదంపై ద్వంద్వవైఖరికి తావులేదని వెల్లడి
- మా దేశానికి రండి.. మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు ఆహ్వానం
- ప్రవాసులతోనూ ప్రధాని సమావేశం
- ముగిసిన రెండు రోజుల పర్యటన





**న్యూఢిల్లీ:** మలేషియా దేశస్తుల స్వప్నం సమృద్ధ మలేషియాను, వికసిత భారత్ అనే మా(భారతీయుల) సంకల్పాన్ని కలిసి సాకారం చేద్దామని ప్రధాని నరేంద్ర మోడీ మలేషియా, భారత్ ప్రజలకు పిలుపునిచ్చారు. సామాజిక భద్రత ఒప్పందంతో మలేషియాలో భారతీయ కార్మికులకు మేలు జరుగుతుందని ఆయన అన్నారు. మలేషియాలోని కౌలాలంపూర్లో రెండు రోజుల పర్యటన సందర్భంగా ఆదివారం మలేషియా ప్రధాన మంత్రి దాతో అన్వర్ ఇబ్రహీంతో కలిసి జరిపిన ఉమ్మడి పత్రికా సమావేశంలో మోడీ ప్రసంగించారు.

ఇరుదేశాలు సాగర సరిహద్దు పొరుగుదేశాలు

భారత్, మలేషియా సంబంధాలు ప్రత్యేకమైనవి. మనం -- సముద్ర సరిహద్దు పొరుగు దేశాలము. శతాబ్దాల నుంచిమన ప్రజల మధ్య లోతైన, ఆత్మీయ సంబంధాలు ఉన్నాయి. ఇప్పుడు భారతీయ మూలాలు ఉన్న జనాభా కలిగిన ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద దేశంగా మలేషియా నిలిచింది. మన నాగరికతలు సాంస్కృతిక వారసత్వం, ప్రజాస్వామ్య విలువలతో ముడిపడి ఉన్నాయి. గతకొన్ని సంవత్సరాలుగా మన సంబంధాలు కొత్త వేగాన్ని పుంజుకున్నాయి,ఇందనం, మౌలిక సదు-పాయాలు, తయారీ రంగాల్లో మన సహకారం చాలా బలోపేతమైంది. డిజిటల్ ఎకానమీ, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయి. పర్యాటకం, ప్రజల మధ్య సంబంధాలు మరింత లోతయ్యాయి అని మోడీ తెలిపారు. రక్షణ రంగంలో

## సహకారం విస్తృతం

ఈ విజయాల నుంచి ప్రేరణ పొంది, ఈ రోజు మన భాగస్వామ్యంలో అనూహ్యమైన వేగం, గాఢత్వం తెచ్చే నిర్ణయం తీసుకున్నాము. భద్రతా రంగంలో కౌంటర్ టెర్రరిజం, ఇంటెలిజెన్స్ షేరింగ్, సముద్ర భద్రతలో సహకారాన్ని మరింత బలోపేతం చేస్తాము. రక్షణ సహకారాన్ని కూడా మరింత విస్తృతం చేస్తాము. ఏఐ. డిజిటల్ టెక్నాలజీలతో పాటు సెమీ కండక్టర్లు, ఆరోగ్యం, ఆహార భద్రతలో భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్తాము. ఈ రోజు జరిగిన సీఈఓ ఫోరమ్ వాణిజ్యం, పెట్టుబడులకు కొత్త అవకాశాలు తెరిచింది. వ్యూహాత్మక నమ్మకంతో ఆర్థిక పరివర్తన మార్గాన్ని నిర్మిస్తాము అని ప్రధాని అన్నారు.

## ఆరు ఒప్పందాలతో భాగస్వామ్యం బలోపేతం

ప్రధాన మంత్రి మోడీ, మలేషియా ప్రధాన మంత్రి దాతో అన్వర్ ఇబ్రహీం మధ్య జరిగిన ఉన్నత స్థాయి చర్చల భారత్-మలేషియా మధ్య 6 ముఖ్యమైన ఒప్పందాలపై ఇరువర్గాలు సంతకాలు చేశాయి. ఇరు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతబలోపేతం చేసే దిశగా ముఖ్యమైన అడుగులుగా ఈ ఒప్పందాలను పరిగణిస్తున్నారు. ఉగ్రపోరులో ద్వంద్వవైఖరికి తావులేదు ఈరోజు(ఆదివారం) ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై కూడా ఫలవంతమైన చర్చలు జరిగాయి. ప్రపంచ అస్థిరత నెలకొన్న ప్రస్తుత తరుణంలో భారత్-మలేషియా మధ్య పెరుగుతున్న మైత్రి రెండు దేశాలకు అత్యంత కీలకం. ఈ రోజు సవాళ్లను అధిగమించేందుకు అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అవసరమని మా(మలేషియా-భారత్) ఉమ్మడి అభిప్రాయం. శాంతి కోసం జరిగే అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తాము. ఉగ్రవాదంపై మా సందేశం స్పష్టమైంది. ఉగ్రవాదంపై పోరులో ద్వంద్వ వైఖరికి, రాజీకి తావులేదు. భారత్-మలేషియా సంబంధాల పట్ల మీ(మలేషియా ప్రధాని) నిబద్ధతకు మేము కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. సమృద్ధమలేషియా అనే మీ కలను, వికసిత భారత్ అనే మా సంకల్పాన్ని కలిసి సాకారం చేద్దాం. మిమ్మల్ని (మలేషియా ప్రధాని) భారత్లో స్వాగతించడానికి ఎదురుచూస్తున్నాము అని ప్రధాని తెలిపారు.

## ఇండో-పసిఫిక్ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ప్రపంచ వృద్ధి ఇంజిన్ గా ఇండో-పసిఫిక్ ప్రాంతం ఉద్భవిస్తోంది. ఆసియాన్తో సహా మొత్తం ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అభివృద్ధి, శాంతి, స్థిరత్వం కోసం మేము కట్టుబడి ఉన్నాము. ఆసియాన్ సెంట్రాలిటీకి భారత్ ప్రాధాన్యత ఇస్తుంది. మలేషియా వంటి మిత్ర దేశాల సహకారంతో ఆసియాన్తో సంబంధాలను భారత్ మరింత విస్తృతం చేస్తుంది. ఆసియాన్-భారత వాణిజ్య ఒప్పందం సమీక్ష త్వరలో పూర్తి చేయడానికి అంగీకరించాము మోడీ అన్నారు.

## సినిమాలు, సంగీతం కీలకం

తమిళ భాష పట్ల సామాన్య ప్రేమ కూడా భారత్, మలేషియాను కలుపుతుంది. మలేషియాలో విద్య, మీడియా, సాంస్కృతిక జీవితంలో తమిళం బలమైన, జీవవంతమైన ఉనికిని చూపిస్తుంది. ఈ రోజు చేసుకున్న ఆడియో-విజువల్ ఒప్పందం సినిమాలు, సంగీతం, ముఖ్యంగా తమిళ సినిమాల ద్వారా మన హృదయాలను మరింత దగ్గర చేస్తుందని నమ్మకం నాకు ఉంది అని మోడీ తెలిపారు

# మార్చి 31 నాటికి.. నక్సల్స్ రహిత దేశంగా భారత్

### కేంద్ర హోంమంత్రి అమిత్ షా

### రాయ్‌పూర్‌లో అధికారులతో సమీక్ష




**న్యూఢిల్లీ:** రానున్న మార్చి 31కల్లా భారత్ నక్సల్స్ రహిత దేశంగా మారబోతోందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పునరుద్ఘాటించారు. మరికొద్ది వారాల్లో గడువు ముగియనుండడంతో నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్లపై ఛత్తీసగఢ్ ప్రభుత్వం, అధికారులతో రాయ్‌పూర్‌లో ఆదివారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. భద్రతా బలగాలను ఏకం చేయడం, మౌలిక వసతుల విస్తరణ, మావోయిస్టుల ఆర్థిక నెట్‌వర్క్‌ను దెబ్బతీయడం, లొంగుబాటు పాలసీల వంటివి నక్సలిజంపై పోరాటంలో సత్ఫలితాలను ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమావేశంలో ఛత్తీసగఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, ఉప ముఖ్యమంత్రి విజయ్ శర్మ, కేంద్ర హోం కార్యదర్శి, ఇంటెలిజెన్స్ బ్యూరో డైరెక్టర్, హోం వ్యవహారాల శాఖ స్పెషల్ సెక్రటరీ, సీఆర్పీఎఫ్, బీసఎఫ్, ఐటీబీపీ, ఎన్ఐఏ డైరెక్టర్ జనరల్, ఛత్తీసగఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార్ఖండ్, తెలంగాణ పోలీసు ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు. కాగా విధ్వంసకర కమ్యూనిస్టు సిద్ధాంతం దేశానికి ఇక ఎంతమాత్రం అవసరం లేదని అమిత్ షా పేర్కొన్నారు. నక్సలైట్లు తమ ఆయుధాలను వీడాలని కోరారు. నవా రాయ్‌పూర్‌లో ఆదివారం నిర్వహించిన ఒక కాంక్లేవ్‌లో మాట్లాడుతూ ఈమేరకు పేర్కొన్నారు. కమ్యూనిస్టుల పాలన ఉన్నచోట అభివృద్ధి ఉండదన్నారు. ప్రజాస్వామ్యంలో ఆ సిద్ధాంతానికి కాలం చెల్లిందని, త్రిపుర, పశ్చిమ బెంగాల్‌లలో వారి పాలన ముగిసిందన్నారు. కేరళలో ఉన్నా అక్కడా తిరువనంతపురం నుంచి మార్పు మొదలైందని పేర్కొన్నారు.

# సావర్కర్‌కు భారతరత్న ఇవ్వాలి


### అప్పుడు ఆ పురస్కారానికే ప్రతిష్ఠ

### వివాదాల్లేని ఉమ్మడి పౌరస్మృతి అవసరం

### బంగ్లాలో హిందువులు ఐక్యంగా పోరాడాలి

### నాకు 75 ఏళ్లు నిండాయి.. అయినా పదవిలో కొనసాగాలని సంఘ్ చెప్పింది

### ఆదేశిస్తే దిగిపోతా: మోహన్ భాగవత్



**ముంబై :** రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆదేశిస్తే దిగిపోవడానికి సిద్ధమేనని ఆ సంస్థ చీఫ్ మోహన్ భాగవత్ స్పష్టం చేశారు. తనకు 75 ఏళ్లు పూర్తయ్యాయని, సాధారణంగా 75 ఏళ్లు దాటాక ఏ పదవిలోనూ లేకుండా పనిచేయాలంటారని, సంఘ్ ఆదేశిస్తే తప్పుకుంటానని చెప్పారు. అయితే తనను సంఘ్ కొనసాగాలని చెప్పిందన్నారు. ముంబైలో జరిగిన సంఘ్ శతాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీజేపీ-సంఘ్ పరివార్‌లో రిటైర్‌మెంట్‌పై చర్చ జరుగుతున్న సమయంలో భాగవత్ వ్యాఖ్యలకు ప్రాధాన్యత ఏర్పడింది.

## మెజారిటీ, మైనారిటీ లేదు.. అంతా ఒకటే

అన్ని వర్గాలను పరిగణనలోకి తీసుకుని, ఎలాంటి వివాదాల్లేకుండా ఉమ్మడి పౌరస్మృతి రూపొందించాలని భాగవత్ అన్నారు. మెజార్టీ, మైనార్టీ లేదని, అంతా ఒకటే సమాజమన్నారు. ముస్లిం, క్రైస్తవ సమాజాలతో పరస్పర విశ్వాసం, స్నేహంతో చర్చలు సాగాలన్నారు. జనాభా అసంతులనకు మతమార్పిళ్లు, అక్రమ చొరబాట్లు, జననాల రేటు తగ్గడం కారణమని చెప్పారు. కనీసం ముగ్గురు పిల్లల్ని కనాలని, అయితే ఇది ఆయా కుటుంబాల ఇష్టాన్ని బట్టి ఉంటుందన్నారు. ప్రలోభాలతో పాటు బలవంతంగా మతం మారిన వారిని తిరిగి హిందూమతంలోకి తీసుకువచ్చేందుకు ఘర్ వాపసీ సరైన పరిష్కారమని చెప్పారు. దేశంలో ప్రస్తుతం కులాన్ని రాజకీయ, స్వార్థ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఏ కులం వారైనా సంఘ్ చీఫ్ కావొచ్చని భాగవత్ స్పష్టం చేశారు. వందేళ్ల ఆర్ఎస్ఎస్ యువ సంస్థ అని చెబుతూ, కార్యకర్తల సగటు వయసు 28అని, 25కు తీసుకొచ్చేందుకు యత్నిస్తున్నామని చెప్పారు. దేశ ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం కుదిరినట్లు భావిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్‌లో 1.25కోట్ల మంది హిందువులు ఐకమత్యంతో పోరాడాలని సూచించారు. వీర్ సావర్కర్‌కు భారతరత్న ఇస్తే దాని ప్రతిష్ఠ పెరుగుతుందని భాగవత్ చెప్పారు. ఈ ప్రతిపాదనపై కాంగ్రెస్ మండిపడింది. సావర్కర్‌కు ఏ ప్రాతిపదికన భారతరత్న ఇవ్వాలని ప్రశ్నించింది.

# గొగోయ్ దంపతులు పాకిస్థాన్ ఏజెంట్లు

### అసోం కాంగ్రెస్ చీఫ్‌పై సీఎం హిమంత శర్మ తీవ్ర ఆరోపణలు

**గువాహటి :** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న ఈశాన్య రాష్ట్రం అస్సాంలో బీజేపీ, కాంగ్రెస్ మధ్య రాజకీయ ఆరోపణలు దేశ సరిహద్దులు దాటాయి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు గౌరవ్ గొగోయ్, ఆయన భార్య ఎలిజబెత్ కోల్‌బర్న్ పాకిస్థాన్ ఏజెంట్లు అని సీఎం హిమంత బిశ్వ శర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. కోల్‌బర్న్ కార్యకలాపాలపై దర్యాప్తు జరిపేందుకు అస్సాం ప్రభుత్వం నియమించిన సిట్ ఇచ్చిన నివేదికలోని అంశాలను ఆదివారం ఆయన మీడియా సమావేశంలో వెల్లడించారు. భారత్‌కు చెందిన అత్యంత సున్నితమైన సమాచారాన్ని కోల్‌బర్న్ పాకిస్థాన్‌కు చేరవేసినట్లు సిట్ విచారణలో తేలిందని తెలిపారు. 'కోల్‌బర్న్ భారత్‌కు రాకముందు లీడ్ పాకిస్థాన్ అనే సంస్థలో పాకిస్థాన్‌లో పనిచేశారు. ఆ సంస్థకు నాయకత్వం వహిస్తున్న అలీ తౌఖీర్ షేక్ అనే వ్యక్తి పాక్ ప్రణాళికా సంఘం మాజీ సలహాదారు. ఆ దేశ గూఢచార సంస్థ ఐఎస్ఐతో అతనికి సంబంధాలున్నాయి. అలాంటి వ్యక్తితో గౌరవ్ గొగోయ్, ఆయన భార్యకు లోతైన సంబంధాలు ఉన్నాయని తేలింది. కోల్‌బర్న్ లీడ్ ఇండియా సంస్థకు బదిలీ అయ్యి భారత్‌కు వచ్చారు. అప్పుడు కూడా ఆమె షేక్ నుంచి జీతం తీసుకున్నారు. భారత ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ)కుచెందిన సున్నితమైన సమాచారం ఉన్న 45 పేజీల రిపోర్టును ఆమె షేక్‌కు పంపారు. గౌరవ్ గొగోయ్ కూడా 2013లో అత్యంత రహస్యంగా పాకిస్థాన్‌లో 10 రోజులు పర్యటించారు. ఈ కేసు దేశ భద్రతకు సంబంధించినది కాబట్టి దీనిని కేంద్ర సంస్థలే దర్యాప్తు చేయాలి. ఆ మేరకు కేంద్ర హోంశాఖకు సిఫారసు చేయాలని మా ప్రభుత్వం నిర్ణయించింది' అని సీఎం హిమంత తెలిపారు. గొగోయ్ తన నిజాయితీని నిరూపించుకోవాలని లేదంటే దేశద్రోహ విచారణ ఎదుర్కోవాలని డిమాండ్ చేశారు. సీఎం మీడియా సమావేశం నిర్వహిస్తుండగానే గౌరవ్ గొగోయ్ ఎక్స్ వేదికగా కౌంటర్ ఇచ్చారు. 'సీఎం ప్రెస్‌మీట్ సూపర్ ఫ్లాప్ అయిన సీ గ్రేడ్ సినిమా కంటే దరిద్రంగా ఉంది. సీఎం చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలు. సీఎం, ఆయన కుటుంబం దాదాపు 4 వేల ఎకరాల భూమిని ఆక్రమించినట్లు మా జ్యోమోయ్ పరివర్తన్ యాత్రలో బయటపెట్టాం. దానిని కప్పిపుచ్చేందుకే సీఎం ఈ ఆరోపణలు చేస్తున్నారు' అని గౌరవ్ గొగోయ్ ఆరోపించారు.

# 45 లక్షల కోట్ల దిగుమతులు.. పెద్ద విషయమేం కాదు!

- ఐదేళ్లలో కేవలం వైమానిక రంగం కోసమే రూ.9 లక్షల కోట్లు అవసరం
- ఐదేళ్లలో భారత మొత్తం దిగుమతులు రూ. 181 లక్షల కోట్లకు చేరుతాయి
- ప్రస్తుతం విడుదల చేసినది రెండు పేజీల ఫ్రేమ్‌వర్క్ మాత్రమే
- చేర్చాల్సినవి చాలా ఉన్నాయి: గోయల్




**న్యూఢిల్లీ:** అమెరికా నుంచి ఐదేళ్లలో రూ.45 లక్షలకోట్ల దిగుమతులు పెద్ద విషయమేమీ కాదని కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ చెప్పారు. 2,717 లక్షల కోట్ల (30 ట్రిలియన్ డాలర్ల) ఆర్థిక వ్యవస్థగా ఎదిగే లక్ష్యంతో ముందుకెళ్తున్న మన దేశానికి ఆ స్థాయి దిగుమతులు సాధారణమేనని పేర్కొన్నారు. వాణిజ్య ఒప్పందంలో భాగంగా అమెరికా నుంచి అత్యంత భారీగా దిగుమతులు చేసుకునేందుకు భారత్ అంగీకరించడంపై ఆయన పీటీఐ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "వచ్చే ఐదేళ్లలో కేవలం వైమానిక రంగం కోసమే రూ.9 లక్షల కోట్లు (100 బిలియన్ డాలర్లు) అవసరం. ఇక చమురు, సహజవాయువు, ఎల్పీజీ ఉత్పత్తుల దిగుమతులు అంతకన్నా చాలా ఎక్కువగా ఉంటాయి. ప్రస్తుతం భారత్ వివిధ దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న రూ.27 లక్షల కోట్ల (300 బిలియన్ డాలర్ల) ఉత్పత్తులను అమెరికా నుంచే దిగుమతి చేసుకోవచ్చు. ప్రపంచంలోని అన్ని ప్రాంతాల నుంచి మనం దిగుమతులు చేసుకుంటున్నాం. వచ్చే ఐదేళ్లలో మన దిగుమతులు రూ. 181 లక్షల కోట్ల (2 ట్రిలియన్ డాలర్ల)కు పెరుగుతాయి. భారత్‌లో భారీగా డిమాండ్ ఉండటం ఖాయమని, అందుకు తగినట్టుగా మీరు ఉండాలని అమెరికా వాణిజ్య అధికారులకు నేను స్పష్టంగా చెప్పాను కూడా. ఇప్పటికే అమెరికా నుంచి భారత్‌కు రూ.4.5 లక్షల కోట్ల (50 బిలియన్ల) మేర దిగుమతులు జరుగుతున్నాయి. ప్రస్తుతం భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా వృద్ధి చెందుతోంది. అందుకు అనుగుణంగా పరిశ్రమలకు అవసరమైన అత్యాధునిక యంత్రాల నుంచి డేటా సెంటర్లు, వైమానిక రంగ అవసరాల దాకా భారీ స్థాయిలో అవసరం. ఉక్కు పరిశ్రమలకు కోకింగ్ కోల్ (అత్యధిక నాణ్యత ఉన్న రాతిబొగ్గు) కావాలి. పెరుగుతున్న దేశీయ వినియోగానికి తగినట్టుగా చమురు ఉత్పత్తులు అవసరం. వాటన్నింటికీ అమెరికా సరఫరా చేయగలదు" అని గోయల్ పేర్కొన్నారు. నిజానికి ఇవన్నీ యూపీఏ అధికారంలో ఉన్నప్పటి నుంచీ దిగుమతి అవుతున్నవేనని, ఇప్పుడు కొత్తగా ఏమీ లేదని తెలిపారు. ఇక అమెరికా సుంకాలు 18శాతానికి తగ్గడం మంచి పరిణామమని అభివర్ణించారు. అమెరికాలో మన సరుకులకు పోటీ ఇచ్చే చైనాపై 35శాతం, ఇతర దేశాలపై 19%, ఆపైన సుంకాలు ఉన్నాయని.. అంటే మన ఉత్పత్తులు తక్కువ ధరకే అందుబాటులో ఉండి డిమాండ్ పెరుగుతుందని, మన ఎగుమతులు పెరుగుతాయని చెప్పారు.

## ఒప్పందంలో చేర్చాల్సినవి చాలా ఉన్నాయి

ప్రస్తుత అమెరికా-భారత్ వాణిజ్య ఒప్పందం సంయుక్త ప్రకటన కేవలం రెండు పేజీల ఫ్రేమ్‌వర్క్ మాత్రమేనని.. ఇందులో చేర్చాల్సినవి ఇంకా చాలా ఉంటాయని పీయూష్ గోయల్ చెప్పారు. భారత్‌లో వ్యవసాయ, పాడి రంగాల ప్రయోజనాలు దెబ్బతినకుండా వాణిజ్య ఒప్పందంలో రక్షణలు కోరినట్టే.. అమెరికా కూడా మన ఉత్పత్తులు వెల్లువలా వచ్చిపడకుండా రక్షణలు కోరుతుందని తెలిపారు. చర్చల్లో ఇది సాధారణమేనని, ప్రక్రియ ఇంకా కొనసాగుతోందని చెప్పారు. అంతేతప్ప ఈ సంయుక్త ప్రకటనలో ఫలానా అంశాలపై రక్షణలు లేవంటూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు.

# అమెరికాతో వాణిజ్య ఒప్పందం 'సంపూర్ణ లొంగుబాటు'

### 12న నిరసనలకు రైతుసంఘాల పిలుపు

అమెరికాతో భారత్ కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని 'సంపూర్ణ లొంగుబాటు'గా రైతు సంఘాలు అభివర్ణించాయి. ఇది కునారిల్లుతున్న అమెరికా ఆర్థిక వ్యవస్థకు మేలు కలిగిస్తుందే తప్ప భారత్‌కు కాదని అభిప్రాయపడ్డాయి. ఇందుకు నిరసనగా ఈ నెల 12న ఆందోళన చేయనున్నట్టు తెలిపాయి. ఈ విషయాన్ని సంయుక్త కిసాన్ మోర్చా(ఎసకేఎం) సహా పలు రైతు సంఘాల నాయకులు శనివారం ప్రకటించారు. ఈ ఒప్పందం కారణంగా భారత వ్యవసాయ రంగాన్ని అమెరికా బహుళజాతి సంస్థల చేతుల్లో పెట్టినట్టయిందని విమర్శించారు. ఇందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి గోయల్ రాజీనామా చేయాలని డిమాండు చేశారు. ఆల్ ఇండియా కిసాన్ సభ నాయకుడు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ప్రభావం వ్యవసాయం, పాడి రంగాలపై అధికంగా ఉంటుందని చెప్పారు. ఎర్ర జొన్నలు, సోయా చెక్క, సోయా నూనెలపై దిగుమతి సుంకాలను తగ్గించడాన్ని తప్పుపట్టారు.

# పోరాడి ఓడిన నేపాల్

## ఇంగ్లండ్ కష్టంగా.. 4 పరుగుల తేడాతో గెలుపు..







ముంబై: టీ20 ప్రపంచకప్‌లో సంచనాలు సృష్టించేందుకు వచ్చిన చిన్న జట్లు ఆ దిశగా అగ్రస్థాయి జట్లకు ఊహించని షాకులిస్తున్నాయి. మొదటి రోజే నెదర్లాండ్స్, యూఎస్ఏ జట్ల పోరాటపటిమతో స్ఫూర్తి పొందిన నేపాల్.. రెండుసార్లు చాంపియన్ ఇంగ్లండ్‌ను వణికించింది. ఇరుజట్ల మధ్య ముంబైలోని వాంఖెడే వేదికగా ఆఖరి బంతి వరకూ హోరాహోరీగా సాగిన గ్రూప్-సీ మ్యాచ్‌లో ఇంగ్లిష్ జట్టు చావు తప్పి కన్ను లొట్టపోయిన చందంగా 4 పరుగుల స్వల్ప తేడాతో నేపాల్‌పై గెలిచింది. బ్రూక్ సేన నిర్దేశించిన 185 పరుగుల ఛేదనలో ఆ జట్టు.. నిర్ణీత ఓవర్లలో 180/6 వద్దే ఆగిపోయి తృటిలో సంచలనాన్ని నమోదుచేసే సువర్ణావకాశాన్ని చేజార్చుకుంది.

దీపేంద్ర సింగ్ (44), కెప్టెన్ రోహిత్ (39), లోకేశ్ (39నాటౌట్) పోరాడారు. అంతకుముందు మొదట బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్.. జాకబ్ బెతెల్ (55), కెప్టెన్ హ్యారీ బ్రూక్ (52), విల్ జాక్స్ (39నాటౌట్) రాణించడంతో 20 ఓవర్లలో 184/7 స్కోరు చేసింది. బ్యాట్‌తో పాటు బంతితోనూ ఒక వికెట్ తీసిన జాక్స్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ దక్కింది. మ్యాచ్‌ను చూసేందుకు నేపాలీలు భారీ స్థాయిలో వాంఖెడేకు రావడం విశేషం.

### విజయానికి చేరువగా వచ్చినా..

పటిష్టమైన బౌలింగ్‌ను ఎదుర్కొనే క్రమంలో 42 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయినా నేపాల్ పోరాడింది. దీపేంద్ర సింగ్, రోహిత్ మూడో వికెట్‌కు 54 బంతుల్లోనే 82 రన్స్ జోడించి ఆ జట్టును పోటీలోకి తెచ్చారు. కానీ రెండు ఓవర్ల వ్యవధిలోనే ఈ ఇద్దరూ పెవిలియన్ చేరడంతో నేపాలీలు ఒకింత నిరాశే ఎదురైంది. అయితే ఆరో స్థానంలో క్రీజులోకి వచ్చిన లోకేశ్ వీరోచితంగా పోరాడాడు. 17 ఓవర్లలో 139/4గా ఉన్న ఆ జట్టు.. విజయానికి అత్యంత చేరువగా వచ్చిందంటే అది అతడి పోరాటమే.

ఆర్చర్ 18వ ఓవర్లో రెండు భారీ సిక్సర్లు కొట్టిన అతడు.. వుడ్ తర్వాతి ఓవర్లోనూ రెండు బౌండరీలు బాది బ్రూక్ సేనకు చెమటలు పట్టించాడు. అతడి బాదుడుతో నేపాల్ విజయ సమీకరణం 6 బంతుల్లో 10 రన్స్‌గా మారింది. అయితే చివరి ఓవర్ వేసిన సామ్ కరణ్.. యార్కర్లతో కట్టడిచేసి 5 రన్స్ మాత్రమే ఇచ్చి ఇంగ్లండ్ పరువు కాపాడాడు. లేకుంటే ఇంగ్లండ్‌కు మరో 2009 ఉదంతం (నెదర్లాండ్స్‌పై ఓటమి) తప్పకపోయేది!

### సంక్షిప్త స్కోర్లు

ఇంగ్లండ్: 20 ఓవర్లలో 184/7 (బెతెల్ 55, బ్రూక్ 53, దీపేంద్ర సింగ్ 2/23, నందన్ 2/25);

నేపాల్: 20 ఓవర్లలో 180/6 (దీపేంద్ర 44, లోకేశ్ 39, డాసన్ 2/21, జాక్స్ 1/17)




# కివీస్ ఘనంగా..

## ఆఫ్ఘాన్‌పై రికార్డు విజయం

చెన్నై: పొట్టి ప్రపంచకప్‌ను న్యూజిలాండ్ ఘనంగా ఆరంభించింది. ఆదివారం చెన్నైలో ఆఫ్ఘానిస్థాన్‌తో జరిగిన గ్రూప్-డీ నాలుగో మ్యాచ్‌లో కివీస్.. ప్రత్యర్థిని 5 వికెట్ల తేడాతో ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్ తమ ముందుంచిన 183 పరుగుల ఛేదనను బ్లాక్ క్యాప్స్ 17.5 ఓవర్లలోనే దంచేసింది. ఓపెనర్ టిమ్ సీఫర్ట్ (42 బంతుల్లో 65, 7 ఫోర్లు, 3 సిక్సులు) మెరుపు ఇన్నింగ్స్‌కు తోడు గ్లెన్ ఫిలిప్స్ (25 బంతుల్లో 42, 7 ఫోర్లు, 1 సిక్స్), మార్క్ చాప్‌మన్ (17 బంతుల్లో 28, 2 ఫోర్లు, 1 సిక్స్), డారిల్ మిచెల్ (14 బంతుల్లో 25, 1 ఫోర్, 1 సిక్స్) రాణించారు.

ఈ మెగా టోర్నీ చరిత్రలో కివీస్‌కు ఇదే అత్యుత్తమ ఛేదన (అంతకుముందు ఇంగ్లండ్‌పై 167) కావడం విశేషం. ఛేదనలో 14 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయిన కివీస్.. తర్వాత సీఫర్ట్, ఫిలిప్స్ బాదుడుతో పుంజుకుంది.

ఈ ఇద్దరూ 46 బంతుల్లోనే 74 రన్స్ జోడించారు. తర్వాత ఫిలిప్స్ నిష్క్రమించినా.. సీఫర్ట్, చాప్‌మన్ నాలుగో వికెట్‌కు విలువైన 36 రన్స్ జోడించారు. అర్ధ శతకం తర్వాత సీఫర్ట్‌ను నబీ ఔట్ చేసినా మిచెల్, కెప్టెన్ శాంట్నర్ (17నాటౌట్) లాంఛనాన్ని పూర్తిచేశారు.

మ్యాచ్ లో తొలుత బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘాన్.. ఆరంభంలో తడబడినా గుల్బాదిన్ నయీబ్ (35 బంతుల్లో 63, 3 ఫోర్లు, 4 సిక్సులు) ధనాధన్ ఆటతో మెరుగైన స్కోరు చేసింది. సెదికుల్లా (29), గుర్బాజ్ (27) అతడికి అండగా నిలిచారు. టీ20ల్లో ప్రత్యర్థి ఎదుట 180౦ టార్గెట్‌ను ఉంచి ఓడటం 26 మ్యాచ్‌ల్లో ఆఫ్ఘానిస్థాన్‌కు ఇదే ప్రథమం.

# శ్రీలంక బోణీ



కొలంబో: ఐసీసీ టీ20 ప్రపంచకప్‌లో సహ ఆతిథ్యదేశంగా ఉన్న శ్రీలంక ఈ టోర్నీని విజయంతో ఆరంభించింది. సొంత మైదానం (కొలంబో)లో జరిగిన తమ తొలి మ్యాచ్‌లో ఆ జట్టు.. ఐర్లాండ్‌పై 20 పరుగుల తేడాతో విజయం సాధించింది. బ్యాట్‌తో ఆశించిన స్థాయిలో రాణించలేక చతికిలపడ్డ ఆ జట్టు.. బంతితో మాత్రం ప్రత్యర్థిని కట్టడిచేసింది. టాస్ ఓడి మొదలు బ్యాటింగ్ చేసిన లంకేయులు.. 20 ఓవర్లకు 163/6కు మాత్రమే పరిమితమయ్యారు. కుశాల్ మెండిస్ (43 బంతుల్లో 56, 5 ఫోర్లు) నిలకడకు తోడు ఆఖర్లో కమిందు మెండిస్ (19 బంతుల్లో 44, 4 ఫోర్లు, 2 సిక్సులు) ధనాధన్ మెరుపులతో ఆ జట్టు గౌరవప్రదమైన స్కోరు చేసింది. ఐర్లాండ్ బౌలర్లలో డాక్‌రెట్ (2/17), మెక్‌కార్తి (2/40) తలా రెండు వికెట్లు తీశారు. ఛేదనలో ఐర్లాండ్ 19.5 ఓవర్లలో 143 రన్స్ వద్దే ఆగిపోయింది. హ్యారీ టెక్టర్ (40) టాప్ స్కోరర్. లంక స్పిన్నర్లు తీక్షణ (3/23), హసరంగ (3/25) తలా మూడు వికెట్లతో ఆ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించారు.

# 'సూర్య జోక్ చేస్తుండనుకున్నా'

## నా వరల్డ్‌కప్ కల నిజమైందిలా..!



ఒకరి గాయం.. మరొకరికి వరం అనే మాట ఆటల్లో నూరుపాళ్లు నిజమే. ప్రస్తుతం టీ20 ప్రపంచకప్‌లో ఆడుతున్న మహమ్మద్ సిరాజ్ విషయంలో అదే జరిగిందని చెప్పొచ్చు. మొన్నటి వరకూ విహారయాత్ర ప్రణాళికలు వేసుకున్న మియా భాయ్ అనుకోకుండా స్క్వాడ్‌లోకి వచ్చాడు. హర్షిత్ రానా స్థానంలో చోటు దక్కించుకున్న అతడు.. బుమ్రా గాయపడడంతో తుది జట్టులో ఉండి.. పవర్ ప్లేలో రెండు వికెట్లతో యూఎస్ఏను ఓడించడంలో కీలకమయ్యాడు. తనకు వరల్డ్‌కప్ ఆడే అవకాశం రావడంపై సిరాజ్ రియాక్షన్ ఏంటంటే..రెండేళ్లుగా టీ20 జట్టులోకి రాని సిరాజ్ ఏకంగా ప్రపంచకప్‌లో ఎంట్రీ ఇచ్చాడు. పేస్ ఆల్‌రౌండర్ హర్షిత్ రానా మోకాలి గాయంతో టోర్నీకి దూరమవ్వడంతో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ సీనియరైన సిరాజ్‌కు ఫోన్ చేసి వచ్చేయాలని చెప్పాడు. ఇదే విషయాన్ని వాంఖడేలో ఆరంభ పోరు తర్వాత మీడియాతో పంచుకున్నాడు హైదరాబాదీ స్పీడ్‌స్టర్. ముంబైకి విమానంలో వస్తుంటే.. నేను వరల్డ్‌కప్ ఆడడమా.. ఇది కలా? నిజమా? అనిపించింది. ఎందుకుంటే.. ఏడాదిగా వరల్డ్‌కప్ కోసం అందరూ కష్టపడుతున్నారు. నాకు అవకాశం రాదులే అనుకున్నా. అయితే.. రెండు రోజుల క్రితం స్ట్రెంత్ కండీషనింగ్ కోచ్ అడ్రియాన్ లె రౌక్స్ మెసేజ్ చేసి నీ ప్రణాళికలు ఏంటీ? అని అడిగాడు. అప్పటికే రంజీ ట్రోఫీలో నాలుగు రోజులు ఆడిన నేను విశ్రాంతి తీసుకుంటున్నా. సో.. అతడికి రిప్లయ్ ఇవ్వలేదు. కాసేపటికే సూర్యభాయ్ ఫోన్ చేశాడు. మియా.. నీ వస్తువులు బ్యాగులో సర్దుకో.. వచ్చి స్క్వాడ్‌లో చేరు అని నాతో అన్నాడు. మొదట నేను అతడి మాటల్ని సీరియస్‌గా తీసుకోలే. జోక్ చేస్తున్నాడేమో అనుకున్నా. స్వదేశంలో టీ20 ప్రపంచకప్ ఆడాలనేది నా కల. దేవుడు నాకది రాసి పెట్టాడు. అందుకనే నేను ఇక్కడ ఉన్నాను అని మీడియా సమావేశంలో సిరాజ్ వెల్లడించాడు.

# సర్వీసెస్‌దే సంతోష్ ట్రోఫీ

గువాహటి: దేశవాళీలో ప్రతిష్టాత్మక ఫుట్‌బాల్ టోర్నీ అయిన సంతోష్ ట్రోఫీని సర్వీసెస్ సొంతం చేసుకుంది. ఆదివారం అసోంలోని దాకువాఖనలో జరిగిన ఫైనల్‌లో సర్వీసెస్.. 1-0తో కేరళను ఓడించి 79వ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుంది. ఇరుజట్ల మధ్య హోరాహోరీగా జరిగిన ఫైనల్‌లో సర్వీసెస్ తరఫున స్ట్రైకర్ అభిషేక్ పవార్ 109వ నిమిషంలో గోల్ కొట్టి ఈ టోర్నీలో ఆ జట్టును 8వ సారి విజేతగా నిలిపాడు.

# సాత్విక్, రాధా ద్వయానికి టైటిల్.. దేవిక గెలుపు జోరు



ఢిల్లీ: అజర్‌బైజాన్ లోని బాకులో జరిగిన అజర్‌బైజాన్ ఇంటర్నేషనల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత యువ షట్లర్లు మెరిశారు. మిక్స్‌డ్ డబుల్స్‌లో హైదరాబాద్‌కు చెందిన సాత్విక్ రెడ్డి, రాధికా శర్మ (హర్యానా) జోడీ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్ గెలుచుకుంది. మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్‌లో సాత్విక్, రాధా.. 24-22, 10-21, 24-22తో మూడో సీడ్ మిహాజిలో, అంజెల (సెర్బియా) పై గెలిచారు. రాధికా.. భారత మహిళా బ్యాడ్మింటన్ యువ సంచలనం తన్వి శర్మ సోదరి. ఇక సింగిల్స్ విభాగంలో ఇటీవలే థాయ్‌లాండ్ మాస్టర్స్ గెలిచిన దేవికా.. 21-10, 21-13తో భారత్‌కే చెందిన నవ్యపై గెలిచి టైటిల్ నెగ్గింది.

# లాక్రోస్‌లో భారత్ డబుల్ ధమాకా

## అనుదీప్ రెడ్డి సారథ్యంలో మెన్స్ టీమ్‌కు పసిడి




రియాద్: వచ్చే ఒలింపిక్స్‌లో ఆడించనున్న క్రీడల్లో ఒకటైన లాక్రోస్‌లో భారత్ అదరగొట్టింది. సౌదీ అరేబియాలోని రియాద్ ఆతిథ్యమిచ్చిన ఆసియా లాక్రోస్ చాంపియన్‌షిప్‌లో భారత పురుషుల, మహిళల జట్లు స్వర్ణాలు సాధించి సరికొత్త చరిత్ర సృష్టించాయి. ఉత్తరఅమెరికాలో ప్రాచుర్యం పొంది ఇప్పుడిప్పుడే ఆసియాలో ఉనికిని చాటుకుంటున్న ఈ క్రీడ హాకీ ఆటను పోలి ఉంటుంది. భారత పురుషుల జట్టుకు తెలంగాణలోని మహబూబ్‌నగర్‌కు చెందిన అనుదీప్ రెడ్డి సారథిగా వ్యవహరిస్తున్నాడు. భారత్, పాకిస్థాన్, సౌదీ అరేబియా, ఇరాక్ పాల్గొన్న ఈ టోర్నీ ఫైనల్‌లో భారత్.. 9-2 స్కోరుతో ఇరాక్‌ను ఓడించి టైటిల్ గెలిచింది. టోర్నీ ఆసాంతం జట్టును విజయవంతంగా నడిపించిన అనుదీప్.. అంతర్జాతీయ స్థాయిలో సత్తాచాటి రాష్ట్ర కీర్తిని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడించాడు. ఇదే టోర్నీలో భారత మహిళల జట్టు.. 22-5తో పాకిస్థాన్‌పై గెలిచి స్వర్ణం నెగ్గడం గమనార్హం.

# సంక్రాంతికి అన్నపూర్ణ 'సోగ్గాళ్లు'.. అప్పుడే కర్చీఫ్ కూడా..

సంక్రాంతి సీజన్ అంటే టాలీవుడ్ కు అసలైన పండుగ అని చెప్పడంలో డౌట్ అక్కర్లేదు. పెద్ద హీరోల సినిమాలు, ఫ్యామిలీ స్టోరీలకు కలిసొచ్చే సమయం ఇదే. అయితే ప్రతి ఏడాది లాగానే 2027 సంక్రాంతికి కూడా భారీ చిత్రాల సందడి ఉండబోతోందనే ఇప్పటికే క్లారిటీ వచ్చింది. అదే సమయంలో తాజాగా టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ అన్నపూర్ణ స్టూడియోస్ చేసిన ఒక్క ట్వీట్ ఇప్పుడు సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. "వాసి వాడి తస్సాదియ్యా... వచ్చే 15వ జనవరి 2027 సంక్రాంతికి సోగ్గాళ్లు వస్తే పండగ ఇంకా కలర్ ఫుల్ గా ఉంటాది కదా.. డేట్ మార్క్ చేసుకోండి" అంటూ ఎమోజీలతో చేసిన పోస్ట్ వైరల్ అవుతోంది. అక్కినేని అభిమానుల్లో ఒక్కసారిగా జోష్ నింపుతోంది. ఆ ఒక్క లైన్ తోనే సంక్రాంతి రిలీజ్ ను అధికారికంగా అన్నపూర్ణ స్టూడియోస్ ప్రకటించినట్లే.




అంతేకాదు ఆ ప్రాజెక్ట్ పై మరో ఇంట్రెస్టింగ్ క్లూ కూడా బయటకు వచ్చింది. సోగ్గాళ్లు అంటే.. ముగ్గురు హీరోలు అని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. దీంతో అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి రానున్న మూవీ.. మల్టీస్టారర్ అని తెలుస్తోంది. ముఖ్యంగా సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజు లాంటి ఫ్యామిలీ ఎంటర్టైనర్ గా ఉండొచ్చని సినీ ప్రియులు అంచనా వేస్తున్నారు. గతంలో అన్నపూర్ణ స్టూడియోస్ నుంచి వచ్చిన సోగ్గాడే చిన్నినాయనా, బంగార్రాజు సినిమాలు 2016, 2022 సంక్రాంతి సీజన్లలోనే వచ్చి మంచి విజయాలు సాధించాయి. విలేజ్ బ్యాక్ డ్రాప్, పండుగ వాతావరణం, ఫ్యామిలీ సెంటిమెంట్, కామెడీతో రూపొందిన ఆ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఇప్పుడు అదే బ్రాండ్ ను కొనసాగిస్తూ మరో భారీ ప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నట్లు ట్వీట్ ద్వారా తెలుస్తోంది. అయితే సోగ్గాళ్లు అంటే ఎవరు? నాగార్జున, నాగచైతన్య మళ్లీ కలిసి వస్తారా? లేక కొత్త హీరోలు కూడా కనిపిస్తారా? తండ్రి, అన్నయ్యతో అఖిల్ కనిపిస్తారా? అంటూ నెటిజన్లు డిస్కస్ చేసుకుంటున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్లాన్ ఏంటోనని మాట్లాడుకుంటున్నారు. దీంతో సినిమాకు సంబంధించిన అఫీషియల్ అనౌన్స్మెంట్ వస్తే కానీ అసలు విషయం తెలియదు. దీంతో దాని కోసమే అంతా వెయిట్ చేస్తున్నారు. సంక్రాంతి సీజన్ లో ఫ్యామిలీలతో థియేటర్లకు వచ్చే ఆడియన్స్ సంఖ్య ఎక్కువ. అందుకే ఫ్యామిలీ ఎంటర్టైనర్లకు ఆ సీజన్ గోల్డెన్ ఛాన్స్ గా అంతా భావిస్తారు. దీంతో ఇప్పటికే రిలీజ్ డేట్ లాక్ చేయడం ద్వారా అన్నపూర్ణ స్టూడియోస్ తమ ప్రాజెక్ట్ పై పూర్తి నమ్మకంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఏదేమైనా వచ్చే సంక్రాంతికి ఇప్పటికే నుంచే పోటీ పెరుగుతుంది. మరి అన్నపూర్ణ సంస్థ ఏ మూవీని తీసుకురానుందో వేచి చూడాలి.




# నీల్ 'డ్రాగన్'.. తారక్ ఇంకా స్లిమ్ అవుతారా?

టాలీవుడ్ స్టార్ హీరో, యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్.. ఇప్పుడు డ్రాగన్ మూవీతో ఫుల్ బిజీగా ఉన్న విషయం తెలిసిందే. కన్నడ స్టార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న ఆ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. భారీ బడ్జెట్ తో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ నిర్మిస్తున్న ఆ మూవీపై ఇప్పటికే అటు ఆడియన్స్ లో.. ఇటు సినీ ప్రియుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అదే సమయంలో ఎన్టీఆర్ లుక్ తో పాటు ఫిట్నెస్ ట్రాన్స్ఫర్మేషన్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారింది. మూవీలో రోల్ కు తగ్గట్టు కంప్లీట్ గా కొత్తగా కనిపించేందుకు ఆయన పెద్ద ఎత్తున వెయిట్ తగ్గుతున్న సంగతి తెలిసిందే. గతంలో పవర్ ఫుల్, బల్కీ ఫిజిక్ తో స్క్రీన్ పై కనిపించిన ఎన్టీఆర్.. ఇప్పుడు స్లిమ్ అండ్ షార్ప్ లుక్ లోకి మారడం అభిమానులను, మూవీ లవర్స్ ను ఇప్పటికే షాక్ కు గురి చేసింది. రీసెంట్ గా హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ లో ఎన్టీఆర్ కనిపించిన వీడియో కూడా అందరినీ ఆకట్టుకుంటోంది. అందులో తారక్.. స్లిమ్ ఫిట్ బాడీ, గుబురు గడ్డం, ఇయర్ కు రింగ్, బ్లూ జీన్స్ తో పాటు హుడ్డీ ధరించి స్టైలిష్ గా కనిపించడంతో ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఇదే డ్రాగన్ ఫైనల్ లుక్ అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఇప్పటికే ఎన్టీఆర్ లుక్స్ కు సంబంధించిన పిక్స్ వైరల్ అవ్వగా.. ఇదే ఫైనలేమోనని అంటున్నారు. కానీ సినిమా కోసం ఎన్టీఆర్ ట్రాన్స్ఫర్మేషన్ ఇంకా కొనసాగుతూనే ఉందని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. మరింత సన్నగా, ఫిట్ గా మారేందుకు ఆయన స్పెషల్ డైట్, ప్రత్యేక వర్కౌట్స్ ఫాలో అవుతున్నారని సమాచారం. దీంతో ఆ విషయం తెలిసి.. సినిమాను ఓ రేంజ్ లో నీల్ ప్లాన్ చేస్తున్నట్లు ఉన్నారని ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. తమ అభిమాన హీరో ఇంకా స్లిమ్ అవుతారా అంటున్నారు. అదే సమయంలో రోల్ కోసం ఇంత డెడికేషన్ చూపించడం తారక్ కమిట్మెంట్ కు బెస్ట్ ఎగ్జాంపుల్ అని అంతా అభిప్రాయపడుతున్నారు. నిజానికి ప్రశాంత్ నీల్ సినిమాల్లో హీరో క్యారెక్టర్లు చాలా ఇంటెన్స్ గా, పవర్ ఫుల్ గా ఉంటాయి. అందుకే ఎన్టీఆర్ ను కూడా కంప్లీట్ కొత్త అవతార్ లో.. నెవ్వర్ బిఫోర్ అనేలా ప్రశాంత్ నీల్ ప్రెజెంట్ చేయాలని చూస్తున్నట్లు క్లియర్ గా తెలుస్తోంది. ఏదేమైనా లుక్ నుంచి ఫిట్నెస్ వరకు ప్రతి విషయంలో కూడా తారక్ తీసుకుంటున్న కేర్ సినిమాపై అంచనాలు భారీగా పెంచుతోంది. ఇప్పుడు మూవీ నుంచి ఫస్ట్ గ్లింప్స్ లేదా టీజర్ ను రిలీజ్ చేస్తే.. సినిమాపై హైప్ మరింత పెరగడం ఖాయమని సినీ ప్రియులు చెబుతున్నారు. ఏదేమైనా అల్ట్రా స్లిమ్ అవతార్ లో ఎన్టీఆర్ మరోసారి కొత్త ట్రెండ్ సెట్ చేస్తారా? అనే ఆసక్తి అందరిలో ఏర్పడింది. మరేం జరుగుతుందో వేచి చూడాలి.



# మొదటి నుంచే మృణాల్‌కు ఆ సమస్య ఉందట!

లైట్స్, కెమెరాలు, చప్పట్లు, ఎంతో మంది అభిమానులు.. సినీ సెలబ్రిటీ అంటే ఎవరికైనా మొదట ఇదే గుర్తొస్తుంది కానీ వాళ్లు ఆ స్థాయికి రావడానికి పడే కష్టాలు, ఇబ్బందులు, ఎదుర్కొన్న సమస్యలు ఇవేవీ కనిపించవు. ఇండస్ట్రీకి రాకముందు, రీల్ లైఫ్ కాకుండా రియల్ లైఫ్ లో ఒక్కొక్కరు ఒక్కో సమస్యను ఎదుర్కొని ఉంటే, కొంతమందికి తమలో తమకే ఒక సమస్య ఉంటుంది. టెలివిజన్ ఇండస్ట్రీ నుంచి సినీ రంగంలోకి వచ్చిన భామ మృణాల్ ఠాకూర్ జర్నీ కూడా అలాంటిదే. ఆమె కెరీర్ జర్నీ చాలా ఇన్స్పిరేషన్ కూడా. అయితే మృణాల్ ఎన్ని సినిమాలు చేసినా ఆమెకు ఎక్కువ క్రేజ్ ను తెచ్చిపెట్టింది మాత్రం సీతారామం సినిమానే. ఆ సినిమాలో సీతగా కనిపించి, తెలుగు ప్రేక్షకుల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారు మృణాల్. సీతారామం తర్వాత మృణాల్ పలు సినిమాలు చేసి, వాటితోనూ మంచి ఫలితాల్ని అందుకున్నారు. అయితే సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా రాణిస్తున్న మృణాల్ లో మొదటి నుంచి ఓ సమస్య ఉండేదట. అదే ఆత్మవిశ్వాసం. తనకు ముందు నుంచి కూడా ఆత్మవిశ్వాసం తక్కువని, ఇండస్ట్రీలోకి వచ్చిన తర్వాతే తనకు ఆత్మవిశ్వాసం పెరిగిందని ఆమె చెప్పారు. ఈ విషయాన్ని స్వయంగా మృణాల్ ఠాకూరే ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. సిద్ధాంత్ చతుర్వేదితో కలిసి మృణాల్ చేసిన దో దివానే సెహర్ మే అనే సినిమా ఫిబ్రవరి 20న ప్రేక్షకుల ముందుకు రానున్న సందర్భంగా ఆ చిత్ర ప్రమోషన్స్ లో భాగంగా పలు ఇంటర్వ్యూల్లో పాల్గొంటున్న మృణాల్ ఈ విషయాన్ని బయటపెట్టారు. ఇండస్ట్రీకి వచ్చిన కొంత కాలం వరకు కూడా తనలో ఆత్మవిశ్వాసం చాలా తక్కువగా ఉండేదని చెప్పారు. ఏ పని మొదలుపెట్టి చేస్తున్నా తనకు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కాస్త తక్కువగానే ఉండేదని, ఇండస్ట్రీకి వచ్చిన కొత్తల్లో కూడా తాను ఏ సినిమా ఒప్పుకున్నా, ఏ పాత్ర చేస్తున్నా దాంతో పాటూ తనను కొన్ని అనుమానాలు వెంటాడేవని, ఈ పాత్రకు నేను సరిపోతానా అనే ప్రశ్న తనకు మనసులో తరచూ మెదిలేదని, రీసెంట్ గా రిలీజైన సన్ ఆఫ్ సర్దార్2 మూవీ వరకు కూడా తాను అలానే ఫీలయ్యే దాన్నని ఆమె తెలిపారు. కానీ ఇప్పుడు తనలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బాగా పెరిగిందని, కాకపోతే ఆ కాన్ఫిడెన్స్ రావడానికి తనకు చాలా టైమ్ పట్టిందని, అప్పుడప్పుడు నన్ను నేను నమ్మడానికి ఇంత టైమ్ తీసుకున్నానని అనిపిస్తుందని ఆమె చెప్పారు. అయితే ఇప్పుడు ఆత్మవిశ్వాసం పెంచుకున్న మృణాల్, దాని గురించి సరికొత్తగా చెప్తున్నారు. ఆత్మవిశ్వాసమంటే భయం లేకపోవడం కాదని, భయంతో కూడి ముందుకు సాగడం అని అంటున్నారు.



# అక్కడా మీనాక్షి పాదం మోపుతోందా?

హర్యానా బ్యూటీ మీనాక్షి చౌదరి ప్రతిభకు తగ్గ అవకాశాలు అందుకోవడంలో వెనుకబడుతోంది. చిన్న సినిమాతో నటిగా ప్రయాణం మొదలు పెట్టిన అమ్మడు అనతి కాలంలో స్టార్ హీరోలకు ప్రమోట్ అయినా? ఇంకా ఆస్టార్ లీగ్ లో మాత్రం చేరలేదు. సెకెండ్ లీడ్స్ లోనే కంటున్యూ అవుతోంది. వెనుక వంద కోట్ల క్లబ్ లో చేరిన చిత్రం ఉన్నా? ఛాన్సులు అందుకోవడంలో వెనుకబడిందంటే? అదృష్టం కలిసి రాకనే అనాలి. ఇటీవలే విడుదలైన -అనగనగా ఒక రాజు-తోనూ మంచి విజయాన్ని అందుకుంది. సంక్రాంతికి రిలీజ్ అయిన సినిమా విమర్శకుల ప్రశంస లందుకుంది. మీనాక్షి పాత్రకు మంచి పేరొచ్చింది. కానీ అమ్మడి తాజా లైనప్ చూస్తే మాత్రం ఖాళీగానే ఉంది. ప్రస్తుతం చేతిలో ఉంది -వృషకర్మ- ఒక్కటే. ఇందులో యువ సామ్రాట్ నాగచైతన్యకు జోడీగా నటిస్తోంది. ఈ చిత్రం మినహా కొత్త ప్రాజెక్టే ఏది చేతిలో లేదు. ఈ సినిమా విజయం సాధించినా? వెంటనే మరో సినిమాకు సైన్ చేసే గ్యారెంటీ కూడా కనిపిం చడం లేదు. ఇవన్నీ అమ్మడు ముందుగానే గెస్ చేసిందో ఏమోగానీ తాజాగా మీనాక్షి చౌదరి ఫోకస్ శాండిల్ వుడ్ పై మళ్లించినట్లు కనిపిస్తోంది. కన్నడ స్టార్ రక్షిత్ హీరోగా నటించనున్న సినిమాలో హీరోయిన్ ఛాన్స్ అందుకుందని వార్తలొస్తున్నాయి. కిరణ్. రాజ్. కె ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. గతంలో ఇద్దరి కాంబినేషన్ లో రిలీజ్ అయిన -777చార్లీ- భారీ విజయం సాధించిన సంగతి తెలిసిందే. కన్నడలో మరో 100 కోట్లు రాబట్టిన చిత్రాల జాబితాలో చార్లీ నిలిచింది. ఈ నేపథ్యంలోనే రక్షిత్ తో మరోప్రాజెక్ట్ ప్లాన్ చేస్తున్నాడు. ఇందులో హీరోయిన్ గా తొలుత కన్నడ నటినే తీసుకో వాలనుకున్నారు. కానీ మీనాక్షి చౌదరి ఆ పాత్రకు పర్ఫెక్ట్ గా సూటవ్వడంతో ఆమెని ఎంపిక చేస్తున్నట్లు తెలుస్తోంది. మీనాక్షికి సరైన సమయంలో వస్తోన్న అవకాశం ఇది. ఇప్పటికే తెలుగు సహా తమిళ్ లో కూడా సినిమాలు చేసింది. కానీ కోలీవుడ్ లో కూడా బిజీ అవ్వలేదు. బాలీవుడ్ లో అదృష్టాన్ని ఆరంభంలోనే నిరూపించుకునే ప్రయత్నం చేసింది. -అప్ స్టేర్స్- అనే చిత్రంతోనే చిత్ర పరిశ్రమలోకి ఎంట్రీ ఇచ్చింది. అటుపై బాలీవుడ్ లో అవకాశాలు అందుకోవడంలో విఫలమైంది. దీంతో టాలీవుడ్ పై దృష్టి పెట్టింది. ఇప్పుడిక్కాడా ప్రతికూల పరిస్థితులు ఏర్పడ టంతో? కన్నడ మార్కెట్ లోకి ఎంటర్ అవుతుంది. మరి అక్కడైనా కలిసొస్తుందా? లేదో చూడాలి. ప్రస్తుతం అన్ని చోట్ల హీరోయిన్ల మధ్య తీవ్రమైన పోటీ ఉంది. ఎక్కడ అవకాశాలు వస్తే అక్కడికి జంప్ అవుతున్నారు. మడి కట్టుకుని కూర్చోకుండా పని చేస్తున్నారు. కానీ మీనాక్షి చౌదరి మాత్రం గ్లామర్ ఎలివేషన్లకు దూరంగా ఉంటుంది. అదే అమ్మడికి టాలీవుడ్ లో ప్రతికూలంగా మారింది.

# పెద్దపులి సంచారం...

## చిగురుమామిడి మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటవీ శాఖ హెచ్చరిక



చిగురుమామిడి, జనత న్యూస్: కోహెడ మండలంలో పెద్దపులి సంచారం వార్త ఇప్పుడు చిగురుమూడి మండలం స్థానిక గ్రామాలను వణికించేస్తోంది. కొద్దిరోజుల క్రితం సిద్దిపేట ప్రాంతం నుంచి జనగాం వైపు వెళ్లిన పెద్దపులి, మళ్లీ అదే మార్గంలో వెనుతిరిగి ప్రస్తుతం కోహెడ సమీప అటవీ ప్రాంతంలో తిష్టవేసినట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. పులి కదలికలు చిగురుమామిడి మండల సరిహద్దులకు చేరువలో ఉండటంతో యంత్రాంగం అప్రమత్తమైంది. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు రానున్న రెండు రోజుల పాటు అత్యంత జాగ్రత్తగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప నిర్మానుష్య ప్రాంతాలకు వెళ్లకూడదని అధికారులు గట్టిగా హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా రైతులు పొలాల వద్దకు వెళ్లేటప్పుడు, పశువుల కాపరులు అడవి ప్రాంతాలకు వెళ్లేటప్పుడు ఒంటరిగా కాకుండా గుంపులుగా వెళ్లాలని అటవీ శాఖ సూచిస్తోంది. గ్రామాల్లో రాత్రి వేళల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అటవీ శాఖ అధికారులు ఇచ్చే సూచనలను ప్రతి ఒక్కరూ పాటించాలని కోరుతున్నారు. మీ ప్రాంతంలో ఎక్కడైనా పులి అడుగుజాడలు కనిపించినా లేదా పశువులపై దాడి జరిగినట్లు గమనించినా ఏమాత్రం ఆలస్యం చేయకుండా అటవీ శాఖ వారి సెల్ నెంబర్ 92477 40525 కు వెంటనే సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజలు భయాందోళన చెందకుండా అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని కోరారు.

# ఇస్రోలో శాస్త్రవేత్తగా పూర్వ కరీంనగర్ జిల్లా యువకుడు ఎంపిక



జగిత్యాల, జనతా న్యూస్: పూర్వ కరీంనగర్ జిల్లా (ప్రస్తుతం జగిత్యాల జిల్లా) కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన ముమ్మాడి రాజసింహ భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)లో శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజశేఖర్, ఉమారాణిల కుమారుడైన రాజసింహ విద్యలో ప్రతిభ కనబరిచి ఈ విజయాన్ని సాధించారు. రాజసింహ జగిత్యాలలో పదో తరగతి విద్యను పూర్తి చేసి, అనంతరం వరంగల్‌లో ఇంటర్మీడియట్ చదివారు. తర్వాత జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో ప్రతిభ కనబరిచి కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం భారత అంతరిక్ష విజ్ఞాన సాంకేతిక సంస్థలో ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో ప్రవేశం పొందారు. బీటెక్ చివరి సంవత్సరంలోనే క్యాంపస్ నియామకాల ద్వారా ఇస్రోలో శాస్త్రవేత్తగా ఎంపికయ్యారు. గ్రామీణ ప్రాంతం నుంచి అంతరిక్ష పరిశోధన సంస్థలో స్థానం సంపాదించడం పట్ల కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. వివిధ వర్గాల నుంచి రాజసింహకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# మున్సిపల్ ఎన్నికల కోసం పటిష్ట భద్రతా ఏర్పాట్లు: పోలీస్ కమిషనర్




కరీంనగర్, జనతా న్యూస్ । ఫిబ్రవరి 8, 2026: కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేస్తూ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌తో పాటు జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల నిర్వహణకు ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధనల అమలుపై నిఘా పెట్టేందుకు జిల్లా వ్యాప్తంగా స్టాటిక్ సర్వేలెన్స్ బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం పనిచేస్తున్నాయని చెప్పారు. గత ఎన్నికల్లో నేరచరిత్ర కలిగిన వారు, శాంతి భద్రతలకు భంగం కలిగించే అవకాశమున్న వ్యక్తులను గుర్తించి అవసరమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. వ్యక్తిగత లైసెన్స్ ఆయుధాలు కలిగిన వారు వాటిని సంబంధిత పోలీస్ స్టేషన్లలో డిపాజిట్ చేయాలని ఇప్పటికే ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. కరీంనగర్ కార్పొరేషన్‌లోని 66 వార్డులను వివిధ క్లస్టర్లుగా విభజించి, ఎలాంటి ఘటన జరిగినా తక్షణమే స్పందించేలా పహారా బృందాలను మోహరించినట్లు చెప్పారు. ఎన్నికల రోజు బందోబస్తు ప్రణాళికలో భాగంగా ప్రతి రెండు రూట్లకు ఒక ఇన్‌స్పెక్టర్ స్థాయి అధికారి, ప్రతి నాలుగు రూట్లకు ఒక ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణ బాధ్యతలు నిర్వహిస్తారని తెలిపారు. సున్నిత ప్రాంతాలుగా గుర్తించిన పోలింగ్ కేంద్రాల్లో వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల నియమ నిబంధనలపై ఓటర్లు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎన్నికలు పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో జరగేందుకు ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసు శాఖకు సహకరించాలని పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం కోరారు.

# తలాపునే డ్యాం... తాగునీటి సమస్యపై ప్రశ్నలు

## అలుగునూరు--సదాశివపల్లిలో అభివృద్ధి హామీలు

## బీజేపీ అభ్యర్థులకు మద్దతు కోరిన కేంద్ర మంత్రి బండి సంజయ్



తిమ్మాపూర్, జనతా న్యూస్: మున్సిపల్ ఎన్నికల ప్రచారం నేపథ్యంలో అలుగునూరు, సదాశివపల్లి ప్రాంతాల్లో నిర్వహించిన సమావేశాల్లో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పాల్గొన్నారు. స్థానిక సమస్యలు, తాగునీటి కొరత, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలపై మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ప్రజలను కోరారు. అలుగునూరు ప్రాంతం మానేరు డ్యాం సమీపంలో ఉన్నప్పటికీ తాగునీటి సమస్య కొనసాగుతోందని ఆయన పేర్కొన్నారు. గతంలో వివిధ పార్టీలకు అవకాశమిచ్చినా ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగలేదని వ్యాఖ్యానించారు. ఈసారి బీజేపీ అభ్యర్థులను గెలిపిస్తే అలుగునూరు, సదాశివపల్లి ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. ప్రచారంలో భాగంగా 7, 8 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు సంతోష్, రమాదేవి వెంకట్ రెడ్డి తరఫున మద్దతు కోరారు. తాగునీటి సరఫరా మెరుగుదల, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వీధిదీపాలు, ప్రజా సౌకర్యాల ఏర్పాటు వంటి అంశాలపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. మున్సిపల్ నాయకత్వంలో బీజేపీకి అవకాశం వస్తే ఫిష్ మార్కెట్, కోల్డ్ స్టోరేజ్ వంటి సదుపాయాలు ఏర్పాటు చేసే దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు. సదాశివపల్లి ప్రాంతం కార్పొరేషన్‌లో కలిసిన తర్వాత కూడా ఆశించిన అభివృద్ధి జరగలేదని ఆయన అభిప్రాయపడ్డారు. రహదారులు, భద్రత, మౌలిక వసతుల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. కేంద్ర నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీకి మెజారిటీ స్థానాలు వస్తే కరీంనగర్ అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకురావడానికి ప్రయత్నిస్తామని తెలిపారు. అలాగే పార్టీకి గెలుపు వస్తే కేంద్ర నాయకత్వాన్ని కరీంనగర్‌కు ఆహ్వానించే యోచన ఉందని చెప్పారు. ఈ ప్రచార కార్యక్రమాల్లో బీజేపీ నాయకులు, అభ్యర్థులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రజలను కలుస్తూ తమ తమ హామీలను తెలియజేస్తున్నారు. ఎన్నికల ఫలితాల వరకు స్థానిక రాజకీయాల్లో ఉత్కంఠ కొనసాగనుంది.

# వికాస్‌తోనే వార్డు వికాసం...

## హుస్నాబాద్ అభివృద్ధికి బీఆర్ఎస్ చిరునామా..

## 20వ వార్డులో ఇంటింటి ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే వొడితెల





హుస్నాబాద్, జనత న్యూస్: హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు సమగ్ర అభివృద్ధి చెందాలంటే యువకుడు అయిన మేకల వికాస్ యాదవ్ గెలుపు అనివార్యమని మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం ఆయన 20వ వార్డులో వికాస్ యాదవ్ తరఫున ఇంటింటికీ తిరుగుతూ జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రచారంలో మాట్లాడిన వొడితెల సతీష్ కుమార్, హుస్నాబాద్ పట్టణం నేడు ఈ స్థాయిలో అభివృద్ధి చెందిందంటే అది గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధి ఫలితమేనని స్పష్టం చేశారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, మౌలిక వసతుల కల్పనలో తమ ప్రభుత్వం ఎప్పుడూ వెనుకడుగు వేయలేదని గుర్తు చేశారు. హుస్నాబాద్ రూపురేఖలను పూర్తిగా మార్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

20వ వార్డులో వికాస్ యాదవ్‌ను గెలిపించాల్సిన అవసరాన్ని వివరిస్తూ, ఆయన యువతకు అండగా, ప్రజలకు తోడుగా నిలిచే నాయకుడని అన్నారు. వికాస్ యాదవ్ ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించే వ్యక్తి కాదని, నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేసే యువ నాయకుడని పేర్కొన్నారు. వార్డు ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటూ సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న వ్యక్తికి ఓటు వేయడం ద్వారా అభివృద్ధిని ఆశీర్వదించినట్టేనని తెలిపారు.

వార్డు అభివృద్ధికి అవసరమైన నిధుల మంజూరు, సమస్యల పరిష్కారంలో వికాస్ యాదవ్‌కు తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని సతీష్ కుమార్ భరోసా ఇచ్చారు. ప్రలోభాలకు లొంగకుండా అభివృద్ధిని కాంక్షించే ప్రజలంతా ఈ ఎన్నికల్లో కారు గుర్తుపైన ఓటు వేసి వికాస్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.

# సాంస్కృతిక వైభవంతో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల వార్షికోత్సవం

## "విహారి" పేరుతో విద్యార్థుల ప్రతిభ ప్రదర్శనలు



కరీంనగర్, జనతా న్యూస్: స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో "విహారి" పేరుతో వార్షికోత్సవ వేడుకలు సాంస్కృతిక కార్యక్రమాల మధ్య ఘనంగా నిర్వహించారు. ప్రముఖ నేపథ్య గాయని అదితీ భవరాజు ముఖ్య అతిథిగా హాజరై, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి సమక్షంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సరస్వతి దేవి విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రాథమిక దశ నుంచే నైతిక విలువలపై అవగాహన కల్పించడం అవసరమని అతిథులు తెలిపారు. తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఏకాగ్రతతో అభ్యసిస్తూ వివిధ పోటీ పరీక్షలకు సిద్ధమై మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. చదువుతో పాటు క్రమశిక్షణ, విలువల ఆధారంగా ముందుకు సాగితే సమాజంలో ఉన్నత స్థానం సాధించవచ్చని పేర్కొన్నారు. దేశం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతున్న ఈ సమయంలో యువతకు అనేక అవకాశాలు లభిస్తున్నాయని, అందుకుగాను విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నాయని, విద్యా విధానాలు ప్రశంసనీయమని అతిథులు అభిప్రాయపడ్డారు. డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం పెంపొందించుకోవచ్చని అన్నారు. నైతిక విలువలను పాటిస్తూ బాధ్యతాయుతంగా ఎదగాలని, తల్లిదండ్రులు కూడా పిల్లల ప్రతిభను ప్రోత్సహించాలని సూచించారు. వేడుకల్లో భాగంగా విద్యార్థులు నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పాఠశాల వార్షిక ప్రణాళికలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అభివృద్ధి ప్రయాణాన్ని నృత్యరూపంలో ప్రదర్శించిన కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుకు అందని 'యూరియా'

## అన్నదాతపై టెక్నాలజీ 'ఉరి' యా!

**స్మార్ట్ ఫోన్ చిక్కుల్లో సామాన్య రైతు...**
**అరగంటలోనే స్టాక్ ఖాళీ...**
**వరి పంటను చూసి రైతు కన్నీరు మున్నీరు**



హుస్నాబాద్,జనత న్యూస్:ప్రజాపాలనలో రైతుకు ఊరట లభిస్తుందన్న ఆశలు అడియాసలవుతున్నాయి. వేల రూపాయల పెట్టుబడితో సాగు చేసిన పంటను కాపాడుకునే కీలక దశలో అన్నదాత యూరియా కోసం అల్లాడిపోతున్నాడు. ప్రభుత్వం పారదర్శకత పేరుతో ప్రవేశపెట్టిన 'ఫార్మర్ యాప్' విధానం క్షేత్రస్థాయిలో రైతుకు వరంగా కాక... శాపంగా మారిందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. స్మార్ట్‌ఫోన్ వినియోగం తెలియని సామాన్య రైతులు, ముఖ్యంగా సన్న, చిన్న, కౌలు రైతులు ఈ డిజిటల్ వ్యవస్థలో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. యాప్ లేకుండా యూరియా దక్కని పరిస్థితి రైతును దిక్కుతోచని స్థితికి నెట్టేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### అరగంటలోనే మాయమయ్యే స్టాక్

ఫెర్టిలైజర్ షాపుల్లో యూరియా స్టాక్ ఉన్నప్పుడే యాప్ ద్వారా బుకింగ్ చేసుకోవాలన్న నిబంధన రైతులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. యాప్‌లో స్టాక్ అప్‌డేట్ అయిన కొద్ది నిమిషాల్లోనే 'స్టాక్ ఖాళీ' అనే సందేశం దర్శనమిస్తోంది. వేగంగా స్మార్ట్‌ఫోన్ వాడటం రాని రైతులకు ఇది మొండిచేయే అవుతోంది. ఉదయం నుంచి షాపుల చుట్టూ తిరిగినా, చివరకు యూరియా లేక ఖాళీ చేతులతో ఇంటికి చేరాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు.

### షాప్ యజమానులపై ఆరోపణలు

ఇదిలా ఉండగా, కొందరు ఫెర్టిలైజర్ షాప్ యజమానులు స్టాక్ షాప్‌కు రాగానే యాప్‌లో అప్‌లోడ్ చేసి, ముందుగానే తమకు దగ్గరి రైతులకు సమాచారం ఇస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.దీంతో ఆ రైతులు ముందే యాప్ ద్వారా స్టాక్ బుక్ చేసుకుని యూరియా దక్కించుకుంటుండగా, సమాచారం అందని సన్న, చిన్న రైతులు మాత్రం చేతులెత్తేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని విమర్శలు వస్తున్నాయి.

అంతేకాకుండా, కొందరు షాప్ యజమానులు తమకు దగ్గరైన రైతుల పేర్లతో యాప్‌లో స్టాక్ బుక్ చేయించి, తరువాత అదే యూరియాను అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి.

### కౌలు రైతుల దుస్థితి వర్ణనాతీతం

ఈ పరిస్థితుల్లో కౌలు రైతుల కష్టాలు మరింత తీవ్రమయ్యాయి. భూమి సొంతం కాకపోవడంతో పెట్టుబడుల కోసం వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగే వీరు, ఇప్పుడు యూరియా కోసం యాప్‌ల చుట్టూ తిరగలేక సతమతమవుతున్నారు. చాలామంది కౌలు రైతుల వద్ద స్మార్ట్‌ఫోన్ కూడా లేకపోవడంతో ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తోంది. అప్పటికే స్టాక్ ఖాళీ అవుతుండటంతో వారి ప్రయత్నాలు ఫలించకపోతున్నాయి. పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగా జరిగే యాప్ బుకింగ్‌లో కౌలు రైతులకు సరైన గుర్తింపు లేకపోవడం వారి కష్టాలను రెట్టింపు చేస్తోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### కీలక దశలో వరి పంట

ప్రస్తుతం వరి పంట అత్యంత కీలక దశలో ఉంది. ఈ సమయంలో యూరియా వేయకపోతే పచ్చదనం లేక వరి ఘంటలు పోయ్యకపోవడం దిగుబడి తీవ్రంగా తగ్గే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే అప్పుల ఊబిలో కూరుకుపోయిన రైతుకు ఇది కోలుకోలేని దెబ్బగా మారుతోంది. పొలాలను చూసి కన్నీరు మున్నీరవుతున్న రైతులు, 'పంట కాపాడుకోవాలంటే యూరియా కావాలి... యూరియా కావాలంటే యాప్ కావాలి' అన్న పరిస్థితిపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ప్రభుత్వానికి రైతుల డిమాండ్

యాప్‌లకే పరిమితం కాకుండా ఫెర్టిలైజర్ షాపుల వద్ద ఆధార్ ఆధారంగా పాత విధానంలో యూరియా పంపిణీ చేపట్టాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న ఫెర్టిలైజర్ షాప్ యజమానులపై సంబంధిత అధికారులు వెంటనే దృష్టి సారించి, కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తున్న షాపుల లైసెన్స్‌లను రద్దు చేయాలని రైతులు స్పష్టంగా డిమాండ్ చేస్తున్నారు.కౌలు రైతులకు ప్రత్యేక గుర్తింపు కల్పించి వారికి కూడా సమానంగా యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే టెక్నాలజీ పేరుతో అన్నదాతపై ఉరి బిగించినట్టే అవుతుందని రైతాంగం హెచ్చరిస్తోంది. ప్రభుత్వం స్పందించకపోతే ఇది ప్రజాపాలనకు అగ్నిపరీక్షగా మారక తప్పదని రైతులు స్పష్టం చేస్తున్నారు.





# 18వ డివిజన్‌లో బి ఆర్ ఎస్ ప్రచారం ముమ్మరం



కరీంనగర్, జనతా న్యూస్: కరీంనగర్ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో కొత్తపల్లి పాత మున్సిపల్ ప్రాంతానికి చెందిన 18వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం వేగం పెరుగుతోంది. ఈ క్రమంలో 18వ డివిజన్ అభ్యర్థి ఎం.డి. జమిలోద్దీన్ తరఫున బీఆర్ఎస్ నాయకులు విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు. స్థానిక సమస్యలు, మౌలిక వసతుల అభివృద్ధి అంశాలను ప్రస్తావిస్తూ ఓటర్లను కలిసి మద్దతు కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్, కరీంనగర్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు పాల్గొన్నారు. అలాగే డివిజన్ ఇంచార్జ్ తన్నీరు శరత్ రావు, బెజ్జంకి సర్పంచ్ శ్రీధర్(పెద్దన్న ),బోయినపల్లి నర్సింగరావు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, బండి రమేష్ తదితరులు పాల్గొని ప్రచారంలో భాగమయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణ అభివృద్ధి, మౌలిక వసతుల మెరుగుదల, ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. డివిజన్ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సౌకర్యం, వీధి దీపాల ఏర్పాటు వంటి అంశాలపై ప్రజల నుంచి వచ్చిన అభిప్రాయాలను నమోదు చేసుకుని ఎన్నికల అనంతరం వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాలని ఓటర్లను కోరారు. ప్రచారంలో భాగంగా కాలనీలు, వీధులు సందర్శిస్తూ నాయకులు ప్రజలతో మమేకమయ్యారు. స్థానిక సమస్యలను విన్న నాయకులు వాటి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రక్రియలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర, జిల్లా, గ్రామ స్థాయి నాయకులు, యువజన విభాగం కార్యకర్తలు, మహిళా నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్నికల ప్రచారం కొనసాగుతున్న నేపథ్యంలో డివిజన్‌లో రాజకీయ కార్యకలాపాలు మరింత వేగం పుంజుకుంటున్నాయి.

# భక్తులతో కిటకిటలాడిన యాదగిరిగుట్ట



యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన భక్తులతో.. యాదగిరిగుట్ట ఆలయ పరిసరాల్లో సందడి నెలకొన్నది. కొండపైనా, కిందా ఎక్కడ చూసినా భక్తుల సందడే కనిపించింది. కొండ కింద లక్ష్మీపుష్కరిణి, కల్యాణకట్ట, వ్రత మండపం.. కొండపైన బస్ బే, దర్శన, ప్రసాద క్యూలైన్లు, ప్రధానాలయ ప్రాంగణం భక్తులతో కోలాహలంగా మారాయి. రద్దీ కారణంగా నారసింహుడి ధర్మదర్శనానికి మూడు గంటలు, స్పెషల్ దర్శనానికి గంట సమయం పట్టింది. ఆలయంలో నిర్వహించిన నారసింహుడి నిత్యకల్యాణం, సుదర్శన నారసింహ హోమం, బ్రహ్మోత్సవం, సువర్ణపుష్పార్చన వంటి పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. మరోవైపు ఆలయంలో నిత్య పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం సుప్రభాత సేవతో మొదలైన నిత్య కైంకర్యాలు.. రాత్రి నిర్వహించిన పవళింపు సేవతో ముగిశాయి.

### ఘనంగా యాద'గిరి'ప్రదక్షిణ

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా.. ఆదివారం దేవస్థానం ఆధ్వర్యంలో 'సామూహిక గిరిప్రదక్షిణ' కార్యక్రమాన్ని చేపట్టారు. తెల్లవారుజామున ఉదయం 5:30 గంటలకు వైకుంఠ ద్వారం వద్ద నరసింహస్వామి పాదాలకు భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి గిరిప్రదక్షిణ ఆరంభించారు. గిరిప్రదక్షిణలో భాగంగా భక్తులు రెండున్నర కిలోమీటర్లు కొండ చుట్టూ కాలినడకన ప్రదక్షిణలు చేశారు. అనంతరం కొండపైకి చేరుకుని గర్భగుడిలో స్వయంభూ నారసింహుడిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. గిరిప్రదక్షిణ చేసిన భక్తులకు దేవస్థాన ఆఫీసర్లు ప్రత్యేక దర్శనం సదుపాయం కల్పించి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

### శాస్త్రోక్తంగా 'అష్టోత్తర శతఘటాభిషేకం'

యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అష్టోత్తర శతఘటాభిషేకాన్ని ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన స్వాతి నక్షత్రం సందర్భంగా స్వామి అమ్మవార్లకు శతఘటాభిషేకాన్ని ఘనంగా చేపట్టారు. ఉత్సవంలో భాగంగా.. ప్రధానాలయ ముఖ మంటపంలో స్వర్ణ ధ్వజస్తంభానికి ఎదురుగా శుద్ధ జలంతో కూడిన 108 వెండి కలశాలను వరుసగా పేర్చి వేదపండితుల మంత్రోచ్ఛారణ లు, పారాయణీకుల పారాయణాలు, యాజ్ఞీకులు, రుత్వికుల మూలమంత్ర, మూర్తిమంత్ర హోమాలు, జపాల మధ్య, మంగళ వాయిద్యాల హోరు నడుమ కలశాలకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం 108 కలశాల్లో ఉన్న మంత్రజలంతో స్వామివారికి అర్చనాభిషేకాలు నిర్వహించారు.

# కరీంనగర్ కార్పొరేషన్ ఎన్నికలు

# త్రిముఖ పోటీ ఉత్కంఠ

**మెజారిటీ సంఖ్యపై అన్ని పార్టీల దృష్టి**

**అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ప్రతిష్ఠాత్మక పోటీగా ఎన్నికలు**

**బీజేపీ, బీఆర్ఎస్ బలపరీక్షగా మారిన కరీంనగర్ సమరం**

**డివిజన్ వారీగా హోరాహోరీ పోటీ, ఫలితాలపై ఆసక్తి**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు త్రిముఖ పోటీతో ఆసక్తికరంగా మారాయి. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మధ్య మెజారిటీ స్థానాల సాధన కోసం పోటీ తీవ్రంగా కొనసాగుతోంది. డివిజన్ వారీగా స్థానిక సమీకరణాలు, అభ్యర్థుల బలం, పార్టీ ప్రభావం వంటి అంశాలు ఫలితాలను నిర్ణయించే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా మారినట్లు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్థానిక సంస్థల్లో ఆధిక్యం సాధించడం ద్వారా పార్టీ బలాన్ని నిలబెట్టుకోవాలనే లక్ష్యంతో కాంగ్రెస్ నాయకత్వం ప్రచారం నిర్వహిస్తోంది. అదే సమయంలో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కూడా తమ ప్రభావాన్ని చాటుకోవడానికి కృషి చేస్తున్నాయి. బీజేపీ తరఫున కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్ నేతృత్వంలో పార్టీ అభ్యర్థుల కోసం విస్తృత ప్రచారం సాగుతోంది. ఈ ఎన్నికలు పార్టీ స్థాయిని బలపరిచే అవకాశంగా చూస్తున్నట్లు రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీకి కూడా ఈ ఎన్నికలు ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. స్థానిక నాయకత్వం ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. డివిజన్‌లలో స్థానిక సమస్యలు, అభివృద్ధి అంశాలే ప్రధానంగా ప్రచారంలో నిలుస్తున్నాయి. తాగునీరు, రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై అభ్యర్థులు హామీలు ఇస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో స్వతంత్ర అభ్యర్థుల పోటీ కూడా ప్రధాన పార్టీల లెక్కలను ప్రభావితం చేసే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. పార్టీల మధ్య పరస్పర విమర్శలు, ప్రచార సభలు, ఇంటింటా ప్రచారంతో ఎన్నికల వాతావరణం క్రమంగా ఉత్కంఠభరితంగా మారింది. మెజారిటీ స్థానాల సాధనపై అన్ని పార్టీల దృష్టి కేంద్రీకృతమైంది. ఫలితాలు వెలువడే వరకు రాజకీయ వర్గాల్లో ఆసక్తి కొనసాగనుంది. ఇదిలా ఉండగా ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు జిల్లా ఎన్నికల యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన వసతులు, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, నిఘా బృందాలు, ప్రత్యేక పర్యవేక్షణ వంటి చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల నియమావళి అమలుపై కఠినంగా నిఘా కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు. పోలింగ్ సిబ్బందికి శిక్షణ, సామగ్రి పంపిణీ, రవాణా ఏర్పాట్లు పూర్తిచేసి ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకునేలా చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు కరీంనగర్ రాజకీయ వాతావరణం ఉత్కంఠగా కొనసాగే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు.



శివకుమార్ యాంసాని / జనతా న్యూస్

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com